# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 26, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు


## డబుల్ బెడ్‌రూం ఇండ్ల ప్రారంభానికి సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో...



### మెడికల్ కళాశాలలో కరువైన

# పర్యవేక్షణ

కళాశాలలో ఓ అధికారి రూటే సపరేటు

నెల రోజులైన కళాశాల వైపు చూడని వైనం

సంతకాలకై ఫైల్లు ఇంటి వద్దకే

కళాశాలలో బయోమెట్రిక్ ఉన్న లేనట్టే

వేలు ముద్ర వేయని సిబ్బంది

పట్టించుకోని ఉన్నత అధికారులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో నూతనంగా వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగానే సిఎం కేసీఆర్ జగిత్యాల జిల్లాలో మొదటి విడతలోనే వైద్య కళాశాల ఏర్పాటు చేస్తానని తెలిపి ఇచ్చిన మాట ప్రకారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్‌లోగల దరూర్ క్యాంపులోని ఎస్సారెస్పి స్థలంలో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

2లో...

### తాంత్రిక పూజల్లో కేసీఆర్

# సిద్ధహస్తుడు

2 లో..


ఇతర పార్టీల నేతలను లొంగదీసుకునేందుకు బీఆర్ఎస్ కుట్ర

గ్రూప్ I పరీక్షల రద్దుకు ముమ్మాటికీ కేసీఆరే బాధ్యుడు

నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలిందే

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై నిప్పుల చెరిగిన బండి

ప్రచార రధాన్ని ప్రారంభించిన బండి



**కరీంనగర్ ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ తాంత్రిక పూజల్లో సిద్ధహస్తుడని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ చెప్పారు. సోమవారం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్‌లోని మహా శక్తి ఆలయం వద్ద బండి సంజయ్ మొక్కలు నాటారు. అలాగే బీజేపీ ప్రచార రధాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోమవారం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి అని, నవజ్యోల భారత మహానాయకుడని, మహానోన్నతమైన ఈ శతాబ్దపు రుషి అని, గొప్ప రచయిత, పాత్రికేయుడు, రాజనీతిజ్ఞుడు, ఏకాత్మతా మానవతా సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహోన్నతుడు అని అన్నారు.



2 లో..

### మెట్‌పల్లి మున్సిపల్‌కు

# రూ.కోట్లలో గండి

అక్రమ నిర్మాణాలపై పురపాలక సంస్థ

నామ్ కే వాస్తేగా కొన్నింటిని కూల్చి ఆపై మౌనం

మెట్‌పల్లిలో సగానికి పైగా కట్టడాలు అనాధికారికమే

పూర్తి స్థాయి అనుమతులు ఉన్నవి కొన్నే మాత్రమే

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** నూతన పురపాలక చట్టం అమలులోకి రాకముందు గుర్తించిన నిర్మాణాలకు నోటీసులు ఇచ్చాం. కొత్త చట్టం అమలులోకి వచ్చిన తర్వాత అక్రమ నిర్మాణాలు గుర్తిస్తే వాటిని కూల్చివేసే అధికారం పురపాలక సంస్థ అధికారులకు ఉంది. వాటికి మళ్ళీ నోటీసులు ఇవ్వావల్సిన అవసరం లేదు.

### పారదర్శకంగా

## ఓటరు జాబితా రూపొందించాలి

రోల్ అబ్జర్వర్ సి.సుదర్శన్ రెడ్డి

ఓటరు జాబితా రూపకల్పనపై సంబంధిత అధికారులతో సమీక్ష



2లో...

### గణేష్ నిమజ్జన ఉత్సవాలు

## ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్



16వ పేజీలో...

### భూసేకరణ ప్రక్రియ

## త్వరగా పూర్తి చేయాలి

2 లో..



# మెడికల్ కళాశాలలో కరువైన పర్యవేక్షణ

మొదటి పేజీ తరువాయి..



కాగా ప్రభుత్వ మెడికల్ కళాశాల 2022 సంవత్సరం మొదటి దఫాలోనే ప్రారంభించాలని నిశ్చయించుకొనడంతో దరూర్ క్యాంపులో ఉన్న గోదాములను రూపాయలు 50 లక్షలు వెచ్చించి తాత్కాలిక మరమ్మతులు చేసి 2022 నవంబర్ 15న మంగళవారం హైదరాబాద్‌లో ప్రగతి భవన్ నుండి వర్చువల్ విధానంతో సిఎం కేసిఆర్ జగిత్యాల మెడికల్ కళాశాలను ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటైన మెడికల్ కళాశాలలో 150 సీట్లు అనుమతితో ప్రారంభం అయింది. రెండవ సంవత్సరం మెడికల్ కౌన్సిలింగ్ కూడా పూర్తి అయిన విషయం తెలిసిందే. కాగా సిఎం కెసిఆర్ మెడికల్ కళాశాల నూతన భవనానికి శంకుస్థాపన చేయగా భవన నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఇప్పటి వరకు బాగానే ఉన్నప్పటికీ కళాశాలలోని పరిపాలన విభాగంలో మాత్రం పర్యవేక్షణ కరువైందని పలువురు బాహటంగానే చెప్పుకుంటున్నారు. పరిపాలన విభాగంలోని ఓ ఉన్నతాధికారి కళాశాల ప్రారంభం నుండి పని చేస్తున్నాడు.కానీ అతను కళాశాలలో విధులు నిర్వహించడానికి వచ్చేది మాత్రం నెలకు, రెండు, మూడు నెలల కోకసారి వస్తున్నట్లు సమాచారం.పరిపాలన విభాగంలో సుమారు 60 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తూ ఉంటారు. కాగా వీరికి వేతనాలు అందజేయాలన్న,సెలవు మంజూరు చేయాలన్న, మెడికల్ కళాశాలకు సంబంధించి స్టేషనరీ, తదితర ఖర్చులు తదితర వాటికి సంబంధిత అధికారి సంతకాలు అవసరం ఉంటాయి. ఆ ఫైల్లపై సంతకాలు పెడితేనే, ఉద్యోగులు సెలవులకైన, సాలరీలైన, ఇతర ఖర్చులైన అనుమతులు వస్తాయి. కాని తను కళాశాలకు రాక పోవడంతో ఆ ఫైల్లు అన్ని తన ఉండే ప్రాంతం హైదరాబాద్‌లోని ఇంటికే కళాశాలకు చెందిన ఓ సీనియర్ అసిస్టెంట్ తీసుకెళ్లడం అక్కడ సంతకాలు పెట్టించుకోని తీసుకురావడం జరుగుతుందని సమాచారం. అంతే కాకుండా ఖర్చులు సంబంధిత స్టేషనరి విషయంలో అవకతవకలు జరిగినట్లు బాహటంగానే చర్చించుకుంటున్నారు.పరిపాలన విభాగంలో ఇంత జరుగుతున్న సంభందిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో సంబంధిత అధికారి అడంతే ఆటగా పాడిందే పాటగా సాగుతున్నట్లు కళాశాలలో కోడై కుస్తుంది.కాగా కళాశాలలో బయోమెట్రిక్ ఉండి పనిచేస్తున్నప్పటికీ కళాశాలలో పనిచేస్తున్న ఉద్యోగులు దానిని వినియోగించుకోకపోవడం గమనార్హం.ఇప్పటికైన సంభందిత అధికారులు పరిపాలన విభాగంలో జరుగుతున్న విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి సంభందిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇట్టి విషయమై మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌ను వివరణ కోరడానికై ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

## డబుల్ బెడ్‌రూం ఇండ్ల ప్రారంభానికి సిద్ధం చేయాలి

మొదటి పేజీ తరువాయి..



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండల పరిధిలో చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల కాలనీల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించి, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, లింగన్నపేటలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే గంభీరావుపేట మండల కేంద్రంలో బీసీ కాలనీలో 168, ఎస్సీ కాలనీలో 104, లింగన్నపేటలో 50, నర్మాల గ్రామంలో 30, కోళ్లమద్ది గ్రామంలో 17 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇట్టి కాలనీలలో మౌళిక వసతుల సదుపాయాల కల్పన పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్లీనింగ్, త్రాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, విధి దీపాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్ల బ్లాక్‌లను నంబరింగ్ తదితర మైనర్ రిపేర్ పనులు పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలోనే ఉంటూ పరిశీలించి, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. త్రాగునీరు శాంపిల్ తీసుకుని టెస్టింగ్ చేయాలని, అన్ని బ్లాక్‌లకు సక్రమంగా నీటి సరఫరా అవుతుందో లేదో ముందే పరిశీలించాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల కాలనీలకు వచ్చే రోడ్లకు ఇరువైపుల క్లీనింగ్ పనులు వెంటనే చేపట్టాలన్నారు. ఇండ్లు నూతనంగా కనిపించే విధంగా పెయింటింగ్ వేయాలన్నారు. పండుగ వాతావరణం ఉట్టిపడేలా ప్రారంభోత్సవ కార్యక్రమానికి సర్వం సిద్ధం చేయాలన్నారు. ప్రతి ఇంటిని శుభ్రం చేయడానికి మ్యాన్ పవర్ పెంచుకోవాలని, ప్యాచ్ వర్క్‌లు మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ ఆనంద్ కుమార్, ప్రత్యేక ఉప కలెక్టర్ గంగయ్య, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్, స్థానిక సర్పంచ్ కటకం శ్రీధర్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావులతో పాటు ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి మున్సిపల్‌కు రూ.కోట్లలో గండి

మొదటి పేజీ తరువాయి..

ఇది ఇటీవల కొత్త మున్సిపల్ చట్టం అమలులోకి వచ్చాక అక్రమ నిర్మాణాలు కూల్చివేసే ముందు అధికారులు చెప్పిన మాటలు. ఆ తర్వాత హడవుడి చేసిన అధికారులు...అక్రమ నిర్మాణాలు కేవలం కొన్నింటిని మాత్రమే కూల్చివేసి మౌనంగా ఉండటం పలు విమర్శలు తావిస్తోంది. లక్ష్యం వేసి మరి ఆ కొందరి నిర్మాణాలు కూల్చివేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాని తర్వాత మళ్ళీ అక్రమ నిర్మాణం కూల్చివేతకు కూడా అధికారులు ముందడుగు వేయకపోవడం వెనుక అంతర్యం ఏంటన్న వాదన వినిపిస్తుంది. పైగా కొందరు స్వార్థ రాజకీయ ప్రయోజనాల్లో కూడా మున్సిపల్ అధికారులు భాగస్వామ్యం అయ్యారన్న అపవాదు మూటగట్టుకున్నారు.

**అనాధికార భవన నిర్మాణాలు ఎక్కువ...** మెట్‌పల్లి పట్టణంలో అధికారికంగా అనుమతులు పొంది నిర్మించిన భవనాలే అధికంగా కనిపిస్తున్నాయి. ప్రధాన రహదారి అని భయం లేదు, చిన్నపాటి సందు అన్న బెదురు లేదు. మెట్‌పల్లి పట్టణం నడిబొడ్డున మొదలుకుని శివారు ప్రాంతాల వరకు ఎటువైపు చూసిన పెద్ద పెద్ద భవంతులే దర్శనమిస్తున్నాయి. ఎక్కడో ఒకటి రెండు మినహా మూడు, నాలుగు ఫ్లోర్లు లేకుండా భవనాల నిర్మాణాలు కనిపించవు. ఇవన్నీ మనం రోజు తిరిగే పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయి. అయితే వాటిల్లో సగానికి పైగా భవంతులకు అనుమతులు పొందినా, ఆ అనుమతుల్లో ఉండే ప్లానింగ్ వేరుగా ఉంటుంది, నిర్మించింది మరోలా ఉంటుంది. వాస్తవానికి మున్సిపల్ పరిధిలో ఎవరైనా ఇల్లు నిర్మించాలనుకుంటున్నప్పుడు మొదట మున్సిపల్ అధికారుల నుండి అనుమతి పొందాల్సి ఉంటుంది. ఒకవేళ అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపడితే అధికారులు నిర్మాణాన్ని ఆపడంతో పాటు సంబంధితా వ్యక్తులపై చర్యలు తీసుకోవచ్చు. కొందరు వ్యక్తులైతే అనుమతులు తక్కువ అంతస్తులకు అనుమతి పొంది ఎక్కువ అంతస్తులు వేసిన నిర్మాణాలు మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో కోకొల్లలుగా దర్శనమిస్తాయి.

**నోటీసులతోనే సరి చర్యలు మాత్రం శూన్యం..** మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఆయా నిర్మాణాలకు మున్సిపల్ అనుమతులు లేకపోయినా అధికారులు మాత్రం వాటికి నోటీసులు ఇవ్వడమే కానీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దాంతో కొందరు బిల్డర్లు అధికారులకు భారీ స్థాయిలోకాసులు ముట్టజెప్పి అనుమతులు లేకుండానే పనులు కానిచేస్తున్నారాన్న ఆరోపణలున్నాయి. కొన్నిసార్లు అధికారులు ముందుగా బిల్డింగ్ నిర్మించుకొండని చెప్పి ఆ తర్వాత నోటీసులతో సరిపెడుతున్నారాన్న విమర్శలు ఉన్నాయి. దీంతో మున్సిపల్ ఆదాయానికి గండి పడుతుంది.

**నామ్ కే వాస్తేగా కొన్నింటిని కూల్చి ఆపై మౌనం..** మున్సిపల్ పరిధిలో అధికారులు అక్రమ నిర్మాణాల్లో కొన్నింటిని మాత్రమే నామ్ కే వాస్తేగా కూల్చివేసి మిగతా వాటిని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని భవనాలను రాజకీయ అండదండలతోనే కాపాడుతున్నారాని ఎలాంటి రాజకీయ బ్యాక్‌గ్రౌండ్‌లేని వ్యక్తులకు సంబంధించిన ఇళ్లను మాత్రం నిర్దాక్షిణ్యంగా కూల్చి వేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు రాజకీయ నాయకులు సంబంధిత భవనాల యాజమానులతో మాట్లాడి మున్సిపల్ అధికారులకు సైతం తమకు వస్తున్న వసూళ్లల్లో వాటాలు కేటాయిస్తున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని కొన్ని భవనాలు రహదారి వెంబడి ఉన్నప్పటికి, ఎలాంటి నిబంధనలకు లోబడి భవన నిర్మాణం జరగనప్పటికి వాటిని వదిలేసి కేవలం ఆమాయక ప్రజలకు చెందిన ఇళ్లను మాత్రమే అధికారులు కూల్చివేస్తున్నట్లు తెలుస్తుంది. అంటే ఇక్కడ సామాన్యుడికి ఒక న్యాయం, పలుకుబడి కలిగిన వ్యక్తులకు ఒక న్యాయం అన్నవిధంగా మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు స్థానికంగా చర్చనీయాంశమవుతుంది.

**అక్రమ నిర్మాణాలపై అధికారుల అలసత్వం..** అక్రమ నిర్మాణాలపై హడవుడి చేసిన అధికారులు ఆ కొన్ని నిర్మాణాలను కూల్చివేసిన తర్వాత పట్టణంలోని అక్రమ నిర్మాణాల కూల్చివేత విషయంలో అలసత్వం వహిస్తున్నారాన్న విమర్శలు ఉన్నాయి. పలు వార్డుల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని కొందరు కౌన్సిలర్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వాటిని పట్టించుకోవడం లేదని మరికొందరు కౌన్సిలర్లు చర్చించుకుంటున్నారు. మరికొన్ని వార్డుల్లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు వెళ్ళినప్పుడు స్థానిక వార్డు కౌన్సిలర్ పైరవిలు చేసి అడ్డుకుంటున్నారాని తెలుస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిపెట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడు చాకలి ఐలమ్మ జయంతి

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వీరనారీ చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా ఈనెల 26న నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం రోజున జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఉదయం 11 గంటలకు చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు,ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు,అధికారులు,ఉద్యోగులు,ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జాతీయ రహదారుల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. సోమవారం రోజున న్యూఢిల్లీ నుండి కేంద్ర క్యాబినేట్ కార్యదర్శి (కో ఆర్డినేటర్) తెలంగాణ రాష్ట్ర,జిల్లాస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో జాతీయ రహదారి 563 నిర్మాణానికి కావలసిన 18.916 హెక్టార్ల భూమి సేకరించడం జరిగిందని తెలిపారు.భూసేకరణను సంబంధించిన ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవో నరసింహామూర్తి,రోడ్లు భవనాల శాఖ ఈఈ శ్రీనివాస్,ఆర్‌డబ్ల్యుఎస్ డిప్యూటీ ఈఈ రామారావు,జిల్లా పరిశ్రమల కేంద్రం ఏపిఓపిహెచ్ ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## తాంత్రిక పూజల్లో కేసీఆర్ సిద్ధహస్తుడు

మొదటి పేజీ తరువాయి..

ఈ దేశంలో భోజనం లేకుండా ఏ ఒక్కరు అలమటించకూడదనే ఉద్దేశంతో అంత్యోదయ సిద్ధాంతాన్ని తీసుకొచ్చిన మహనీయుడు పండి దీన్ దయాళ్ ఉపాధ్యాయులు అని, అధికారమే పరమావధిగా కాకుండా సేవే లక్ష్యంగా రాజకీయాలను కొనసాగించాలని చెప్పి గొప్ప వ్యక్తి అని, ఆయన జయంతి సందర్భంగా స్మరిస్తూ మొక్కలు నాటడం ఆనందంగా ఉందన్నారు. ఇతర పార్టీల నేతలనే కాకుండా తన మాట వినని సొంత పార్టీ నాయకులు కూడా నాశనం కావాలని కోరుకుంటూ ఇతర రాష్ట్రాలకు వెళ్లి క్షుద్ర పూజలు చేస్తున్నారని మండిపడ్డారు. గణేషన మండపాలకు తాయిలాల పేరుతో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.3కోట్లు ఇస్తూ యువతను బీఆర్ఎస్ వైపు ఆకర్షించేందుకు కుట్ర చేశారని దుయ్యబట్టారు. దళిత బంధు, బీసీ బంధు ఇస్తామంటూ బీజేపీ సహా ఇతర పార్టీల నేతలను కూడా బీఆర్ఎస్‌లోకి వచ్చేలా ఆశ పెడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఎన్ని వేషాలేసినా, ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు. గ్రూప్ 1 పరీక్షల రద్దుకు ముమ్మాటికీ కేసీఆర్ బాధ్యత వహించి నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు నష్టపోయిన ప్రతి నిరుద్యోగికి రూ.లక్ష పరిహారం ఇవ్వాలని, అలాగే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒక్కో నిరుద్యోగికి రూ.1,60,000 నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేసీఆర్‌కు ఓట్లు అగిగే హక్కు లేదని, నిరుద్యోగులు క్షమించబోరన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు కులాల మధ్య కుమ్ములాటలు పెట్టి గెలవాలని చూస్తొందన్నారు. కాంగ్రెస్ నుండి గెలిచే వాళ్లంతా కేసీఆర్‌కు ఏటీఎం మిషన్ లాంటివాళ్లేనని, ఎప్పుడంటే అప్పుడు వాళ్లను బీఆర్ఎస్‌లోకి తీసుకోవడం ఖాయమన్నారు. ఈసారి కేసీఆర్ పాలనను పాతరేసేందుకు సిద్ధంగా ప్రజలు ఉన్నారని, బీజేపీ నిత్యం ఉండేది ప్రజల్లోనే, ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటామని, ప్రజా సమస్యలపై పోరాడుతున్న కార్యకర్తలపై కేసులు పెట్టి వాళ్ల ఇండ్లు కూల్చేసే దుర్మార్గాలకు కేసీఆర్ ప్రభుత్వం పాల్పడుతోందని, బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడి బీజేపీ కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి చేర్చుకోవాలని చూస్తున్నారని, ఆ పార్టీలోకి వెళ్లిన వాళ్లంతా తప్పును తెలుసుకుని మథనపడుతున్నారని, ఎనాడైనా వాళ్లంతా బీజేపీలోకి వస్తారనే నమ్మకం ఉందన్నారు.



# దోపిడి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**- రూ.4వేల చొప్పున జరిమాన**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

దోపిడి,హత్యకేసులో నిందితునికి జీవిత ఖైదుతో పాటు,రూ.4 వేల చొప్పున జరిమాన విధిస్తూ జిల్లా 1వ అదనపు సెషన్స్ జడ్జి సుగాలి నారాయణ తీర్పు వెలువరించారు.కేసు వివరాల్లోకి వెళితే జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్దుర్తి గ్రామంలో బిరుదల హనుమక్క అనే వృద్దురాలు 29.07.2021 రోజున ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారనే సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.బిరుదుల హనుమక్క అనే వృద్దురాలు వెల్దుర్తి,చుట్టుప్రక్కల గ్రామాల వారికి అప్పుగా డబ్బులు ఇస్తూ ఇలా ఇచ్చిన అప్పుల గురించి,వాటికి గల వడ్డీల గురించి తీసుకున్న వారితో అడుగుతూ ఉండేది,అప్పుగా డబ్బు తీసుకున్న వారితో తరుచూ గొడవలు జరుగుతూ ఉండేవి అప్పు తీసుకున్న వ్యక్తులు బిరుదుల హనుమక్కను చంపి ఉంటారని మృతురాలి కుమారుడు బిరుదుల లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.సీఐ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు అదే గ్రామానికి చెందిన భూమరాజం అనే వ్యక్తి హనుమక్క దగ్గర అప్పు తీసుకున్నట్లుగా ఆ అప్పు విషయంలో వృద్దురాలు హత్య చేసినట్లు హత్యచేసి తన దగ్గర ఉన్న బంగారం,ప్రామిసరీ నోట్లను దొంగిలించినట్లుగా దర్యాప్తులో తేలడం జరిగింది. నిందితుడు ఆయన బొమ్మెన భూమరాజంను అరెస్టు చేసి కోర్టులో చార్జింగ్ దాఖలు చేయగా పిపి.మల్లేశం,కోర్టు మానిటరింగ్ అధికారి ఎస్సై రాజునాయక్,కానిస్టేబుల్ కిరణ్,కోర్టు కానిస్టేబుల్ రామకృష్ణ,పలువురు సాక్షులను ప్రవేశపెట్టగా న్యాయమూర్తి,నిందితుడు అయిన బొమ్మెన భూమరాజంకు జీవితఖైదుతో పాటు,రూ.4 వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ,న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని క్షణికావేశంలో చేసిన నేరాలకైనా,శిక్షలు తప్పవని,అందరూ గమనించాలని ఎస్పీ సూచించారు.పై కేసులో నిందితునికి జీవిత ఖైదు పడటంలో కృషిచేసిన ఎపోలీస్ అధికారులను ఎస్పీ భాస్కర్ అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## మృతి చెందిన ఎఎస్సై ఆత్మకు శాంతి చేకూరాలి

**-జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**


**ధర్మపురి,ప్రభాతవార్త :**

ధర్మపురికి చెందిన ఎఎస్సై రాజమల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా,మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని జిల్లాఎస్పీ ఎగ్గడి భాస్కర్ కోరారు.ధర్మపురికి చెందిన రాజమల్లయ్య వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో ఎఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు.కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా,ఆదివారం రాత్రి మరణించారు.మృతుని పార్థీవ దేహానికి సోమవారం ఉదయం ఎస్పీ భాస్కర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్పీ వెంట స్థానిక సిఐ రమణమూర్తి,ఎస్సైలు ఉన్నారు.

# యూరియా అధికంగా వాడడం వల్ల పంటలపై చీడపీడల దాడి అధికం

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

యూరియా రైతులు వేసిన పంటలకు అధికంగా వాడడం వల్ల పంటలపై చీడపీడల బెడద అధికంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి నాగార్జున రావు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో యూరియా వాడటం వలన చీడపీడల దాడి ఎక్కువగా ఉంటుంది. అధిక వర్షాలు మబ్బులతో కూడిన వాతావరణం వలన మొక్క వేర్ల ధార లవణాలను గ్రహించక ఎత్తు పెరగకపోవడం గమనించవచ్చు దీని నివారణకు ఎరువులను ద్రవ రూపంలో పిచికారి చేసినట్లయితే మొక్కలు చీడపీడల బారి నుండి తప్పించుకోనడమే కాకుండా మంచి ఎదుగుదలను కనబరిస్తాయి.ఆగస్టు,సెప్టెంబర్ మాసంలో కురిసిన అధిక వర్షాల వలన పొలంలో నీరు నిలబడి ఉండడం వలన మొక్కలు పెరగక చీడపీడల భారీ ఎక్కువగా ఉండటం వలన రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు ఎక్కువ మొత్తంలో యూరియాను మొక్కలకు వేయడం వలన మొక్కలు గ్రహించక వృధాగా వెళ్లిపోవడం జరుగుతుంది. దీని నివారణకు యూరియా పొటాష్ కలిగిన మల్టీకేను లీటర్ నీటికి పది గ్రాములు చొప్పున మొక్కకు పిచికారి చేసినట్లయితే ఆకుల ద్వారా ఎరువులను గ్రహించి మంచి ఎదుగుదలను కనబరుస్తాయి. యూరియాను ద్రవ రూపంలో అందుబాటులో ఉంది కావున 500 మిల్లీలీటర్ల యూరియా ద్రావణాన్ని ఇతర పురుగుమందుల్లో కలిపి పిచికారి చేసుకున్నట్లయితే రైతులకు ఎంతోగానో ఉపయోగకరంగా ఉంటుంది. అధిక వర్షాలు కురిసినప్పుడు పత్తి మొక్కలు స్థూల పోషకాలను తీసుకోలేవు,మొక్కల్లో సూక్ష్మపోషకాల లోపాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా జింక్,బోరాన్,ఇనుము లోపాలు ఏర్పడుతాయి.



వాటిని నివారణ చర్యలు చేపడితే మొక్కలు ఆరోగ్యంగా పెరిగి మంచి దిగుబడులు వస్తాయి. అధిక వర్షాలు కురిసినప్పుడు పత్తికి వేరుకుళ్ళు,ఎండు కుళ్ళ సోకే ప్రమాదం ఉంది. ఇవి సోకితే వేర్లు నల్లగా మారి పంట ఎండిపోయే ప్రమాదం ఉంద అన్నారు. రైతులు యూరియా, పొటాష్ కూడిన ద్రవ రూపంలో మొక్కలకు అందించి నట్లు అయితే మరియు పొటాష్ కలిగిన మల్టీ– కె లేదా 19.19.19 . 10 గ్రా లీటర్ నీటికి పైపాటుగా పిచికారి చేసుకోవాలి,వరి పంట చిరుపొట్ట దశలో ఉన్నప్పుడు పొటాస్ ద్రావణంని యూరియా ద్రావణంతో పిచికారి చేసుకున్నట్లు అయితే వరి పంట మంచి దిగుబడిని ఇస్తుందన్నారు.

## బహుజనుల రాజ్యం వస్తే నిరుద్యోగ సమస్య ఉండదు

**-బిఎస్పి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష**

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో 44వ రోజు మన ఊరు మన ఉష కార్యక్రమం నిర్వహించారు. బిఎస్పి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష హాజరై ఇంటింటికి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్,బిఆర్ఎస్ ప్రభుత్వాలు చేస్తున్న దోపిడిని ప్రజలకు వివరించారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ బహుజనుల రాజ్యం వస్తే ఈ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉండదని అన్నారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఒక గ్రూపు 1 ఎగ్జామ్ కూడా సరిగ్గా నిర్వహించని చేతగాని ప్రభుత్వామన్నారు. బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాష్ట్రంలో బహుజనుల రాజ్యం కోసం అడిషనల్ డిజిపి ఉన్నత పదవినే త్యాగం చేసి బిఎస్పి అధికారమే లక్ష్యంగా అలుపెరుగకుండా పనిచేస్తున్నారు అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ విద్య, కార్పొరేట్ వైద్యం,అందక ఎంతో ఇబ్బంది పడుతున్నారు అన్నారు. బిఎస్పి అధికారం వస్తే అన్ని వర్గాలకు ఉచిత కార్పొరేట్,విద్యా,వైద్యం అందించడం జరుగుతుంది అన్నారు.కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల పాలన చూశారని ఈ సారి బిఎస్పికి ప్రజల అధికారం ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి అసెంబ్లి కోశాధికారి ఎండి రియాజ్,మండల అధ్యక్షుడు రవికుమార్,నాయకులు కిరణ్,రాము,శారధ, సంపత్,శ్రీకాంత్, శ్రీలత, సుమలత పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

**కథలాపూర్, ప్రభాతవార్త**



మండలంలోని భూషణ్‌రావుపేట్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మారుతితో పాటూ శేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మధు, శేఖర్‌రెడ్డిలతో పాటూ పలువురు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో, రైతు సంఘం నాయకులు గడ్డం భూమారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం సాధించడమే లక్ష్యంగా పార్టీలో నూతనంగా చేరిన వారు పనిచేయాలన్నారు. సీయం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరడం శుభ సూచకమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో పలువురి చేరిక

**కథలాపూర్, ప్రభాతవార్త**



మండలంలోని తక్కలపల్లి గ్రామానికి చెందిన గీతా కార్మిక సంఘం సభ్యులు వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒరిగిందేమిలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు బస్ ప్రయాణం ఫ్రీగా ఉంటుందని, సిలేండర్ రూ. 5వందలకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు బుపెల్లి సంజీవయ్య, నాయకులు తాళ్లపల్లి రాజు, నల్ల రంజిత్, పోసయ్య, సాయబు, శంకర్, శేఖర్, మనోజ్, రాజేందర్, రిషివర్ధన్, కాంగ్రెస్ నాయకులు కాయితి నాగరాజు, అజీం, లింగాగౌడ్, సత్య నారాయణ, హరిప్రసాద్, గంగాధర్, శ్రీహరి, మొయినొద్దీన్, మనోహర్, ప్రేమ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడి నియమకం

**మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :**

మండలంలోని ఆత్మకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్థి స్థాయి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయునిగా జగన్మోహన్ బదిలీపై వచ్చారు. ఇది వరకు ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడిగా వేముల అనిల్ ఉండగా...పూర్థి స్థాయి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా హుస్నాబాద్ నుండి ప్రమోషన్‌పై రావడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడిని పాఠశాల ఎస్ఎంసి చైర్మెన్ దుద్దుల తిరుపతి, ఉపసర్పంచ్ నేరేళ్ళ శ్రీధర్‌లు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల రాజరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT L.B.NAGAR
I.A.No. 84 OF 2023
IN
O.S.No. 108 OF 2023
Between:
Aella Kishore Reddy ...Petitioner/Plaintiff
AND
K. Venkat Reddy & Others Respondents/Defendants
To
Arun Kumar, S/o Lakshminarayana, Aged about 24 years, Occ: Business, R/o 9-51/A/2, Mallachttu Chowrasta, Husnabad, Karimnagar District, T.S. ...Respondent No.2/ Defendant No.2
Please take notice that the above matter is posted to 31-10-2023 for your appearance either in person or through an advocate before the above Court on the above date by 10.30 AM, failing which you will be set exparte and the Court will decide the matter in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/- D. JAGADISHWAR RAO
K. VEMA REDDY
P. RAJENDER REDDY
D.MANJULA
S. VENKATESHWARLU
K. SUMAN BABU
S.V. MURALI KRISHNA
T. SRILATHA
A. KALYAN KUMAR REDDY
M. APARNA
S. BHANU CHANDER
Advocates
# Flat No.302, 3rd Floor, Owners Pride Building, Opp: Pizza Hut, Road No.12, Banjara Hills, Hyderabad - 500034.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT L.B.NAGAR
O.S.No. 108 OF 2023
Between:
Aella Kishore Reddy ...Plaintiff
AND
K. Venkat Reddy & Others ...Defendants
To
Arun Kumar, S/o Lakshminarayana, Aged about 24 years, Occ: Business, R/o 9-51/A/2, Mallachttu Chowrasta, Husnabad, Karimnagar District, T.S. ...Defendant No.2
Please take notice that the above matter is posted to 31-10-2023 for your appearance either in person or through an advocate before the above Court on the above date by 10.30 AM, failing which you will be set exparte and the Court will decide the matter in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/- D. JAGADISHWAR RAO
K. VEMA REDDY
P. RAJENDER REDDY
D. MANJULA
S. VENKATESHWARLU
K. SUMAN BABU
S.V. MURALI KRISHNA
T. SRILATHA
A. KALYAN KUMAR REDDY
M. APARNA
S. BHANU CHANDER
Advocates
# Flat No.302, 3rd Floor, Owners Pride Building, Opp: Pizza Hut, Road No.12, Banjara Hills, Hyderabad - 500034.

# మాయమాటలు నమ్మితే మోసపోతారు

**- అభివృద్ధి చేసి ఓటు అడుగుతున్నాం : ఎమ్మెల్యే దాసరి**



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధిపొందాలని ప్రతి పక్ష నాయకులు మాయమాటలు చెబుతారని,వాటిని నమ్మితే మోసపోతారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఇంటింటా ప్రచారం లో భాగంగా మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను,గత తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ప్రతిపక్షాలు ధికారంలో ఉన్న సమయంలో నియోజకవర్గ అభివృద్ధిని మర్చిపోయారన్నారు. 40 ఏళ్లలో జరగని అభివృద్ధిని 9 ఏళ్లలో చేసి చూపామన్నారు. ఓట్ల కోసం ప్రతిపక్ష నాయకులు వస్తే అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని నిలదీయాలన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ప్రపంచంలో ఎక్కడలేని పథకాలను అమలు చేస్తున్నారన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ విజయం సాధించడం పక్కా అని,పెద్దపల్లిలో గులాబీ జెండా ఎగిరే విధంగా ఆశీర్వదించాలన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయలు కల్పించాలని ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసిందని, నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీలు,కల్వర్టర్లతో పాటు ఇతర పనులన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామన్నారు. సీఎం కేసీఆర్ దూరదృష్టితో పెద్దపల్లిని జిల్లాగా మార్చారన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మరోసారి గెలిపించాలన్నారు. అనంతరం పెగడపల్లి గ్రామంలో సిడిపి నిధుల కింద నిర్మించనున్న రెడ్డి సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్,జడ్పీటిసి వంగళ తిరుపతిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజ కొమురయ్య, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ నిదానపురం దేవయ్య, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్,మాజీ మార్కెట్ చైర్మెన్ జిన్నా రాంచంద్రారెడ్డి,సర్పంచ్ కాసం శ్రీనివాస్‌రెడ్డి,ఎంపిటిసి జెట్టి దేవేందర్,పిఎసిఎస్ వైస్ చైర్మెన్ బీసగోని తిరుపతి,ఉపసర్పంచ్ బీసగోని రమేష్,మాజీ సర్పంచ్ పోనాస మల్లయ్య, మాజీ ఎంపీటీసీ కారుకూరి సత్యనారాయణ,గ్రామశాఖ అధ్యక్షుడు తోట్ల శ్రీనివాస్, నాయకులు తమ్మిశెట్టి నాగభూషణం,వెలుతురు రమేష్,బండి రమేష్,బెజ్జిల కనకయ్య, కాంపెల్లి సతీష్,జంగం రాజేందర్,ఈర్ల భాస్కర్‌తో పాటు విజేందర్ రెడ్డి,పులి జనార్థన్,ఖరాబుజ శ్రీనివాస్, మల్లేష్,కూకట్ల నవీన్,సర్పంచ్‌లు దొమ్మటి శ్రీనివాస్,బుర్ర మంగ సదానందం,బండ రవీందర్‌రెడ్డి,స్వప్న మోహన్,ఎంపిటిసి లు సుంకం నిర్మల మల్లారెడ్డి,సువర్ణ చందు,కౌసల్య శంకర్, కదురు మానస సతీష్,బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె

**కోరుట్ల, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశావర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆశావర్కర్లు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆశావర్కర్ల అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇస్తున్న పారితోషికాలను రూ. 18వేల పెంచి, ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ. 5లక్షలు, రిటైర్మెంట బెనిఫిట్స్ రూ. 5లక్షలు, సంక్షేమ పథకాలన్నింటినీ వర్తింపజేయాలన్నారు. ఎఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించి, వెయిటేజ్ మార్కులు నిర్ణయం చేయాలన్నారు. మట్టి ఖర్చుల కింద రూ. 50వేలు చెల్లించాలని, పారితోషికం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదన్నారు. టీబీ స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించే పనిని రద్దు చేయాలని, టీబి, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలని, వాలంటీర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆశాలకు పనిభారం తగ్గించాలని, జాబ్ చార్ట్‌ను విడుదల చేయాలన్నారు. 2021జూలై నుండి డిసెంబర్ 6వరకు పీఆర్‌సీ ఎరియల్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16నెలల బకాయిలు చెల్లించాలన్నారు. 32రకాల రిజిష్టర్స్ వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం అందించాలని, క్వాలిటీతో కూడిన 5సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలన్నారు. ఆశాలకు ప్రసూతీ సెలవులపైన సర్క్యులర్ వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు జ్యోతి, మమత, రాధిక, సంజీవరాణి, రాజేశ్వరి, కావేరి, గంగాభవాని, మమత, అన్నపూర్ణలతో పాటూ పలువురు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవ - స్కూల్ విద్యార్థుల ఎఫ్ఎస్‌టీపీ సందర్శన

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విద్యార్థులకు స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి కోరుట్ల మున్సిపల్ పరిధిలోని ఎఫ్ఎస్‌టీపీను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎఫ్ఎస్‌టీపీ పని విధానం గురించి వివరణతో పాటూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసుకోవాలన్నారు. బహిరంగ మల మూత్ర విసర్జన చేయకూడదని వివరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**కథలాపూర్, ప్రభాతవార్త**



మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన మంగ్లారపు సాత్విక రూ. 16వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి కృషితో మంజూరీ కాగా ఆట్టి చెక్కును జడ్పీటీసీ నాగం భూమయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ రవీందర్, నాయకులు పంచిరి శంకర్, రెబ్బాస్ రాజం, సాయిలు, శ్రీధర్, శ్రీను, వ్యాసమహర్షి, సంతోష్, నర్సయ్య, గంగాదర్, సతీష్, భీమరాజం, రమేష్, సంతోష్, సఫి, రాజశేఖర్, రాజేశ్ నరేష్, శ్రీను, రాములు, రాజేందర్, దివాకర్, రాకేష్, గంగాధర్‌లున్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ

**జూలపల్లి,ప్రభాతవార్త :**
నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ,ఈ మేరకు సోమవారం రోజున జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి గ్రామ సర్పంచ్ ఈర్ల మల్లేశం ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఈ నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్నామని గ్రామ సర్పంచ్ మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగిరెడ్డి,రాజవ్వ,పంచాయతీ రాజ్,ఏఈ సు విశాల,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## బడుగు, బలహీన వర్గాల ప్రజలు రాజ్యాధికారం సాధించాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



సామాజిక న్యాయం, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించేందకు ప్రతి ఒక్కరు తమ వెంట నడవాలని తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రెసిడియం చైర్మెన్ పుంజాల వినయ్‌కుమార్, రాష్ట్ర కన్వీనర్ పాండు యాదవ్ అన్నారు. పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ సమాజ కాంగ్రెస్ స్థానిక అంశాలతో పాటూ పలు అంశాలపై తీర్మాణాలను బడుగు, బలహీన వర్గాలను ఏకం చేస్తూ రాజ్యాధికారం దిశగా పయనించేలా సమాయత్తం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు నరహరి, గంగాధర్, రేగొండ దయానంద్, రాజు, వినయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని మాదాపూర్ రోడ్ సమీపంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి సామాన్యం కుటుంబంలో జన్మించి పాశ్చాత్య తత్వవేత్తల కాకుండా వ్యక్తి సమాజంలో సంబంధాన్ని సమగ్రంగా విశ్లేషించారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టనాధ్యక్ష, కార్యదర్శులు సురభి నవీన్‌కుమార్, పోతుగంటి శ్రీనివాస్, మొలుమూరి రాజమురళి, విగ్రహ దాత కైరంకొండ రాజేశం, నాయకులు యాదగిరి బాబు, శీలం వేణు, తిరుమల వాసు, లింబాద్రి, అశోక్, రాజేష్, చాంద్‌పాషా, రంజిత్, నవీన్, సాయి, రమణ, మహేష్, బీజేపీ, బీజేవైయం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా న్యాక్ 25వ వార్షికోత్సవ వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణంలోని న్యాక్ సెంటర్‌లో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ 25వ వార్షికోత్సవ వేడుకలను సెంటర్ ఇంచార్జీ చింతల నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. న్యాక్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు, మహిళలు చేపట్టిన ఆటపాటలు ఆకట్టుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ భవన నిర్మాణ కార్మికులకు న్యాక్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇస్తున్నారన్నారు.

# ప్రధాని ఆవాస్ యోజనతో యువత అభివృద్ధి

### భారతీయ జనతాపార్టీ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జగిత్యాల బిజెపి పార్టీ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అతి సామాన్య కుటుంబంలో 1916 సెప్టెంబర్ 25న జన్మించి అసమాన్య వ్యక్తిగా ఎదిగారు.పాశ్యాత్య తత్వవేత్తల కాకుండా వ్యక్తి సమాజంలో సంబంధాన్ని సమగ్రంగా విశ్లేషించారు.వ్యక్తిగత జీవితం విషయంలోనే కాదు సాంఘీక జీవితం విషయంలోనూ పాశ్చాత్యులు కుటుంబం, సమాజం,మానవజాతి ఇలా అన్నిటిని విభిన్న అంశాలు గానే చూశారు.ఈ మహానుభావుల తాత్విక చింతనల సమహారమే ఇండియన్ ఫిలాసఫీ అని తెలిపారు.అదే బాటలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచారక్ భారతీయ జనసంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారన్నారు.ఉజ్వల యోజన ద్వారా పేదవారికి,గ్యాస్,జన్‌ధన్ ఖాతాలు,ప్రధాని ఆవాస్ యోజన ద్వారా పేదలకు ఇండ్లు,స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా టాయిలెట్ల నిర్మాణం,దీన్ దయాళ్ గ్రామ జ్యోతి యోజన ద్వారా ప్రతి గ్రామానికి కరెంటు సరఫరా,దీన్ దయాళ్ కౌశల్ యోజన ద్వారా స్కిల్ డెవలప్మెంట్ పథకాలను ప్రవేశపెట్టి, విజయవంతంగా అమలు చేస్తున్నది అందరికీ తమ నిర్దేశించిన లక్ష్యాల ఫలాలు అందించాలని భారత ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతుందని అన్నారు.ఆత్మ నిర్బార్ భారత్ పేరుతో రూ.20 లక్షల కోట్ల ప్రత్యేక ప్యాకేజి ప్రకటించి స్వయం ఆధారిత భారత్ ప్రపంచంలో మేటిగా ఎవరిపై ఆధారపడకుండా ఆర్థిక వ్యవస్థ, మౌళిక సదుపాయాలు,సాంకేతికత తదితర అన్ని రంగాల్లో స్వశక్తిగా ఎదగడం కోసం భారత ప్రభుత్వం కృషి చేస్తున్నది.ప్రధానమంత్రి సడక్ యోజన ద్వారా పట్టణాల రహదారుల నుంచి అన్ని గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానించడంతో అన్ని రంగాల్లో మెరుగైన పంపిణీ,సేవలు, సౌకర్యాలు,ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు,జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్,జిల్లా అధికార ప్రతినిధి తిరుమల వాసు,నియోజకవర్గ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి,బిజెవైయం జిల్లా ప్రధానకార్యదర్శి అనిల్,జగిత్యాల మండల అధ్యక్షులు నలువాల తిరుపతి,జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న,కిషన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు,సరిగొల్ల రాజలింగం,పన్నాల సిద్దార్థ రెడ్డి,అఖిల్,అనిల్, రమేష్ ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## జిల్లాస్థాయి పాఠశాలల అండర్ 14 బాలుర క్రీడలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల స్వామి వివేకానంద మినీ స్టేడియంలో జరుగుతున్న జిల్లాస్థాయి పాఠశాల క్రీడల్లో భాగంగా సోమవారం అండర్ 14 బాలుర కబడ్డీ,కోకో వాలీబాల్ ఆటల పోటీలను నిర్వహించినట్లు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మీరాం నాయక్ తెలిపారు.ఇందులో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి కె.రవికుమార్ బహుమతులను అందజేసి మన జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పేట జిల్లా అధ్యక్షుడు పి.విశ్వ ప్రసాద్,పేట జిల్లా కార్యదర్శి ఎస్ అశోక్,పిడిలు పి.కృష్ణప్రసాద్,అజయ్‌బాబు, విద్యాసాగర్, వేణు,వెంకటలక్ష్మి,మల్లేశ్వరి,రవి,తదితరులు పాల్గొన్నారు. సోమవారం గెలుపొందిన విజేతలు కబడ్డీ విభాగంలో మొదటిస్థానంలో మెట్‌పల్లి రెండవ స్థానంలో కోరుట్ల మండలాలు కోకో విభాగంలో మొదటి స్థానంలో కోరుట్ల రెండవ స్థానంలో కొడిమ్యాల,వాలీబాల్ విభాగంలో మొదటిస్థానంలో మెట్‌పల్లి రెండవ స్థానంలో మల్లాపూర్ మండలాలు గెలుపొందాయి.

# రక్తదానం మహాదానం

### ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రక్తదానం మహాదానమని దాతలు ఇచ్చే రక్తంతో ఎందరివో ప్రాణాలను కాపాడొచ్చని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం ఫార్మసీస్ట్ డేను పురస్కరించుకొని కెమిస్ట్ అండ్ డ్రజిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ మాట్లాడుతూ రక్తదానం మహాదానమని దాతల రక్తం ఎందరివో ప్రాణాలను కాపాడుతాయన్నారు.దాతల నుంచి సేకరించిన రక్తంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎందరికో ప్రాణం పోయవచ్చన్నారు.ప్రతి ఒక్కరు ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని అప్పుడే రక్తం పునరుత్పత్తి అవుతుందన్నారు.జీతే జీతే రక్తదాన్ జాతే జాతే నేత్రదాన్ అన్న చందంగా విదిగా రక్తదానం నేత్ర దానాలు చేయాలని ఎమ్మె ల్యే పిలుపు నిచ్చారు. ఫార్మసీస్ట్ డే సందర్భంగా అసోసియేషన్ సభ్యులకు,వీరి సేవలను పొందుతున్న వైద్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.ఈ శిబిరంలో కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అధ్యక్షులు గాలిపెల్లి నర్సయ్యతోపాటు అసోసియేషన్ సభ్యులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఉపేంధర్,ఐఎంఏ అధ్యక్షులు తాటిపాముల సురేష్‌కుమార్, డా.అజయ్, డా.రాచకొండ శ్రీనివాస్‌తో పాటు మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మెపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

### -సిఐటియు జిల్లా కన్వీనర్ రాజలింగం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తమ డిమాండ్ల సాధన కోసం గత 15 రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరమని వెంటనే ప్రభుత్వాలు చర్చలు జరపాలని సిఐటియు జగిత్యాల జిల్లా కన్వీనర్ ముడుగం రాజలింగు డిమాండ్ చేశారు.గత కొన్ని రోజులుగా ఆర్డీవో ఆఫీస్ ఎదుట అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సోమవారం సిఐటియు నాయకులు సందర్శించి అంగన్వాడీలు చేపట్టిన మానవ హారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కన్వీనర్ రాజలింగం మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నారన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపకపోవడం బాధాకరమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రేటర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రూ.10 లక్షలు,ఆయాలకు 5 లక్షలు చెల్లించాలని కోరారు.అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. తుడుం దెబ్బ నాయకులు ఆత్రం రవీంధర్ సంఘీభావం ప్రకటించారు.ఇందులో సిఐటియు జిల్లా కన్వీనర్లు ఇందూరి సులోచన,ఎంఏ చౌదరి,అంగన్వాడీ టీచర్లు సరిత,స్వప్న,శారద, కళావతి, గంగజమున, జ్యోతి,సౌజన్య, మమత,రజిత,పద్మలతో పాటు పలువురు టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి

### -ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఏడాది క్రితం ప్రకటించిన మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రకటించిన వేతనంతో పాటు బకాయిలు వెంటనే చెల్లించాలని ఏఐటియుసి జగిత్యాల జిల్లా అధ్యక్షులు సుతారి రాములు డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు.జగిత్యాల జిల్లా నుండి పెద్ద సంఖ్యలో కార్మికులు తరలివచ్చారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ వర్కర్లకు బకాయిలు చెల్లించలేని ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు టిఫిన్ ఎలా పెడతామని నిలదీ శారు.ప్రభుత్వం ప్రకటనలు చేయ డానికే పరిమితం అవుతోంది తప్పా ఆచరణలో కనబడడం లేదని విమర్శించారు. ప్రభుత్వమే కోడి గుడ్లను సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం ముందుగా మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బకాయిలు చెల్లించడంతో పాటు పెంచిన ధరలు తక్షణమే అందజేయా లన్నారు.మధ్యాహ్న భోజన కార్మికుల సమస్య పరిష్కరమయ్యే వరకు ఏఐటియుసి అండగా ఉండి పోరాటం చేస్తుందని రాములు హెచ్చరిం చారు.కార్యక్రమంలో నాయకులు ముఖ్రం,పెద్ద ఎత్తున మధ్యాహ్న భోజన వర్కర్లు పాల్గొన్నారు.

# గణేష్ మండపం వద్ద ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్‌లో ఎల్లాల రాజేంధర్‌రెడ్డి లావణ్య దంపతులు మట్టి వినాయకుల్ని ప్రతిష్టించారు.సోమవారం గణేష్ మండపం వద్ద విఘ్నేశ్వరునికి పూజల అనంతరం మాతలచే ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

### - సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి,ప్రభాతవార్త :

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని,అందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం సహకారం అందిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ధర్మపురి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో సమైక్య భవనాల నిర్మాణం కోసం రూ.4 కోట్లు నిధులు మంజూరుకాగా,భవనాల నిర్మాణం కోసం ప్రొసిడెంగ్ కాపీలను ఆయా మండలాలకు చెందిన సమైక్య సంఘాలకు సోమవారం ధర్మపురిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,ముఖ్యమంత్రి కెసిఆర్ మహిళల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.అనంతరం పలు వీధుల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి గణనాథులను దర్శించుకున్నారు.అలాగే అక్టోబర్ 3న మంత్రి కెటిఆర్ ధర్మపురిలో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తుండగా అందుకు అవసరమైన ఏర్పాట్లను మంత్రి భారాస ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భారాస ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్

**- మాజీ ఎమ్మెల్యే రమణారావు**

**ఓదెల, ప్రభాత వార్త:**

మోసపూరిత వాగ్దానాలతో సిఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఎద్దేవా చేశారు. ఓదెల మండలం హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ - పల్లెపల్లెకు విజ్జన్న అనే నినాదంతో ఓదెల మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో పాదయాత్రను టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తుక్కుగూడలో ఇటీవల జరిగిన విజయ భేరి బహిరంగ సభలో తెలంగాణ తల్లి సోనియాగాంధీ నేనున్నానంటూ ప్రజలకు భరోసానిస్తూ ప్రకటించిన మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతినెల రూ. 2500, ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు భరోసా పథకం ద్వారా రైతులు, కౌలు రైతులకు ప్రతి ఏటా రూ. 15వేలు, వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు, వరి పంటలు రూ. 500 బోనస్ అందించి ప్రతి రైతుకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి ఎస్సీలకు 6 లక్షలు, ఇతరులకు రూ. 5 లక్షల మంజూరు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం అందిస్తామని, చేయూత పథకం ద్వారా రూ. 4వేలు నెలవారి ఫించన్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు భీమా సౌకర్యం కల్పిస్తామని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు రాకుండా ఉంటాయని, కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలందరికి అండగా నిలిచి గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. బిఆర్ఎస్,



బిజెపి ప్రభుత్వాలు గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసర ధరలు పెంచి పేద ప్రజల నడ్డీ విరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, బైరి రవి గౌడ్, కనుకుంట్ల స్వామి, చిలుక హరికాంత్, శ్రీకాంత్, పిట్టల రవి కుమార్, మూలసాల మాజీ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి, పుప్పాల శంకర్, పెద్దస్వామి, చిన్నస్వామి, అయోధ్య, నారాయణ, శ్రీనివాస్, రాజయ్య రెడ్డి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వేగవంతంగా పట్టణంలో అభివృద్ధి పనులు

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



మెట్‌పల్లి పట్టణంలో వేగవంతంగా జరుగుతున్నట్లు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ రాణవేణి సుజాత సత్యనారాయణ ఆధ్వర్యంలో సర్వసభ్య సాధారణ సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు హాజరుకాగా ఇట్టి సమావేశంలో ప్రవేశపెట్టిన 19 అంశాలను కౌన్సిల్ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదట మంజూరైన 10కోట్లతో పాటు ప్రస్తుతం మంజూరైన రూ.5కోట్ల నిదులతో పట్టణంలో అన్ని వార్డులలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అవుతాయని, మిషన్ భగీరథ పనులు పూర్తి కావస్తున్న కొంతమేర అక్కడక్కడ కావల్సి ఉండగా దానిని కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. మరో ఐదు కోట్లు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకి కౌన్సిల్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం

**-ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుక వెల్లడమే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో సోమవారం పెన్షన్ లబ్ధిదారులకు కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సహకారంతో కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉన్నా మని, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తన తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్ పోటీ చేస్తున్నాడని అందరూ సహకరించి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సేవ చేయడానికి సంజయ్‌కి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా బండ లింగాపూర్ గ్రామానికి చెందిన 33మంది యువకులు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్



సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపిటిసిలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలలో సత్తా చాటిన మెట్‌పల్లి కరాటే విద్యార్థులు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



ఈనెల 24న కొండా భూదేవి గార్డెన్స్‌లో సిద్దిపేటలో జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా తెలంగాణ స్టేట్ సిద్దిపేట చీఫ్ ఆర్గనైజర్ భాగ్యరాజ్, అంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించి 37వ జాతీయ స్థాయి షోటోకాన్ కరాటే టిపెచ్‌ఆర్ కప్ 2023 పోటీలలో పాల్గొన్న పట్టణానికి చెందిన జెకెఎ షోటోకాన్ కరాటే అసోసియేషన్ మెట్‌పల్లి ఆర్గనైజేషన్ నుండి 28 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కటాస్, స్పైరింగ్ విభాగంలో ప్రథమ స్థానంలో 10 బంగారుపథకాలు, ద్వితీయ స్థానంలో 13 వెండి పథకాలు, తృతీయ స్థానంలో 9కాంస్య పథకాలు సాధించిన కరాటే విద్యార్థులకు తెలంగాణ ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ చేతుల మీదుగా సోమవారం ప్రశంసా పత్రాలు, పథకాలు అందజేశారు. అనంతరం విద్యార్థుల ఉత్తమ ప్రతిభకు కృషి చేసిన మండల ప్రధాన శిక్షకులు వంశీనాయుడుని టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ భాగ్యరాజ్, అంజనేయులు తెలంగాణ ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్‌లు సన్మానించి అభినందించారు. వివిధ రాష్ట్రాల నుండి 1000 మంది కరాటే విద్యార్థులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నారని మండల ప్రధాన శిక్షకుడు వంశీనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్లు భాగ్యరాజ్, అంజనేయులు, ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్, మాస్టర్ ప్రవీణ్‌కుమార్, మాస్టర్ వంశీనాయుడు,కరాటే మాస్టర్లు నవీన్, పవన్‌కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో ఉచిత డయాబెటిస్ పరీక్షలు

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ క్యాంప్ సోమవారం ఏర్పాటు చేశారు.ఈ క్యాంప్‌లో 140 మందికి షుగర్ పరీక్షలు, బిపి పరీక్షలు నిర్వహించారు. అలాగే షుగర్ నిర్ధారణ అయినా వారికి తగిన జాగ్రత్తలు సూచనలు మండల వైద్యాధికారి ఉదయ్‌కుమార్ తెలియజేశారు. షుగర్, బిపి ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం అధ్యక్షుడు నోముల రంజిత్‌రెడ్డి, ఎంఎల సలేమున్నిషా, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## మండల ముదిరాజ్ సంఘం కార్యవర్గం

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా తుపాకుల రవి ఎన్నికయ్యారు. చందుర్తి మండల కేంద్రంలో సోమవారం జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షులుగా రవి, ఉపాధ్యక్షులుగా సురేష్, ప్రధాన కార్యదర్శిగా జేడి వెంకటేశం, కార్యవర్గ సభ్యులుగా రేగుల నారాయణ, ప్యాట్ల సతీష్, మట్కాం దేవయ్య ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను మాజీ జడ్పి చైర్ పర్సన్ తుల ఉమ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్ పిట్టల బాబు, మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మొండి వైఖరి వీడనాడాలి

**కోరుట్ల, ప్రభాతవార్త**

తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జేఏసీ ఆధ్వర్యంలో 15వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా ఒంటి కాలుపై నిలబడి తెలంగాణ ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్న జేఏసీని చర్చలకు పిలువకుండా ప్రభుత్వం మొండి వైఖరిని ప్రదర్శిస్తుందని యూనియర్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయి ఈశ్వరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో చేయాల్సిన పోషణ మాసం ఉత్సవాలు ఆగిపోయాయని, పోషకాహారం గురించి తల్లులకు అవగాహన, పిల్లలకు పోషణపై అవగాహన కొరవడిందన్నారు. ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీ జేఏసీని చర్చలకు పిలిచి డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు భాగ్యలక్ష్మి, హిమగిరి, భాగ్య, సుమలత, సునీత, వనిత, విజయలక్ష్మి, రాజమణి, పలువురు అంగన్‌వాడీలు, ఆయాలు పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణం కోసం భూమి కేటాయించాలని తహసీల్దార్‌కు వినతి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

మండలంలోని రేగుంట గ్రామంలో బ్రహ్మం గారి ఆలయం నిర్మాణం కోసం భూమి కేటాయించాలని విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల తహసీల్దార్ ఎమ్మార్వోకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ సంఘ అధ్యక్షుడు ఇనుగుర్తి ప్రసాద్, ఉపాధ్యక్షుడు దూరిశెట్టి, విశ్వబ్రహ్మణ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డె ఓబన్న విగ్రహంను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మండలంలోని పాతదాంరాజ్‌పల్లి గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహంను వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌లు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కుల బాంధవులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు బిల్లులు చెల్లిస్తారా.. ఆత్మహత్య చేసుకోమంటారా

**- సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ ఆవేదన**

రామడుగు ప్రభాతవార్త:



గ్రామ అభివృద్ధి కోసం అప్పులు తెచ్చి మరి అభివృద్ధి చేస్తే అధికారులు పక్షపాత ధోరణితో సకాలంలో నిధులు మంజూరు చేయడం లేదని ఇక తన భార్య బిడ్డలకు ఆత్మహత్య శరణ్యమని వందికుంటపల్లె సర్పంచ్ మొగుళ్ల ఎల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ రాజ్ ఏఇ ప్రగతి నివేదిక చదువుతుండగా గ్రామ అభివృద్ధి కోసం తాను చేసిన పనులకు నిధులు మంజూరు చేస్తారా లేక తన భార్య బిడ్డలతో కలిసి ఆత్మహత్య చేసుకోమంటారా అంటూ సర్పంచ్ పోడియం వద్ద బైఠాయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లయ్య మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా గ్రామానికి ఒక సిసి రోడ్డు ఐన పంచాయితి రాజ్ శాఖ తరుపున మంజూరు చేశారా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడు కావడం వల్లే తన గ్రామానికి ఒక్క అభివృద్ధి పని కూడా మంజూరు కాలేదని ప్రజల త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం తన భార్య మెడలో పుస్తెలమ్మి ప్రజలకు త్రాగునీటి సమస్య పరిష్కరించామన్నారు. నూతన గ్రామ పంచాయితీ నిర్మాణం కోసం నాలుగు గుంటల భూమి కొనుగోలు చేస్తే అధికార పార్టీ ఓ ముఖ్య నేత కుట్రలతో నిర్మాణం ఆగిపోయిందన్నారు. తనకు తెలియకుండానే గ్రామ పంచాయితి అకౌంట్‌లో జమ అయిన నిధులు కట్ అయిపోతున్నాయని ఇప్పటికి 11 లక్షల రూపాయల పనులు చేస్తే 7 లక్షల రూపాయల బిల్లులు మంజూరు అయ్యాయని మిగితా నాలుగు లక్షల రూపాయలు ఎప్పుడు చెల్లిస్తారని ఎంపిఓ రాజశేఖర్ కాళ్ళ మొక్కి వేడుకున్నారు. కాగా అకాల వర్షాల మూలంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరానికి పదివేల రూపాయలు జమ చేస్తామన్న ప్రభుత్వం నేటి వరకు ఎందుకు జమ చేయలేదని మండల పరిషత్ ఉపాధ్యాక్షులు పూరెల్ల గోపాల్ గౌడ్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బాస్కర్‌రావు, తహసీల్దార్ భాస్కర్, వివిధ శాఖల అధికారులు సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## తానా అంతర్జాతీయ కవి సమ్మేళనంలో పాల్గొన్న రాణి ప్రసాద్

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ః**

తానా అంతర్జాతీయ కవయిత్రుల సమ్మేళనంలో ప్రత్యేక అతిథిగా బాల సాహితీవేత్త డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ పాల్గొన్నారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రముఖ బాల సాహితీవేత్త రాణి ప్రసాద్ తానా నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మ కార్యక్రమంలో అంతర్జాతీయ కవులతో పాటు తన విశిష్టమైన కవిత్వాన్ని వినిపించి అందరిని ఆకట్టుకున్నారు. రాణి ప్రసాద్ కవిత్వాన్ని విన్న నిర్వాహకులు సర్టిఫికేట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో 'కుటుంబం కొండంత అండ' అనే కవితను వినిపించి తానా ప్రశంసలు అందుకున్నారు. నవ నాగరిక సమాజంలో ఎవరికి వారుగా విడి పోతూ... విచ్ఛిన్నమై పోతున్న కుటుంబ వ్యవస్థ గురించి కవిత అందరిని ఆలోచింపజేసింది. డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ ఇప్పటికే అనేక జాతీయ అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని తన పేపర్లను ప్రెజెంటేషన్ చేశారు. ఆరు అంతర్జాతీయ రికార్డులను అందుకున్నారు.



సింగపూర్, మలేషియా, థాయ్‌లాండ్, చైనా లాంటి దేశాలలో తన పుస్తకాలను ఆవిష్కరించి తన బొమ్మలను ప్రదర్శించి ఆయా దేశాల ప్రతినిధుల ప్రశంసలు, సత్కారాలు అందుకున్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తానా సభల్లో పాల్గొని కవితలు వినిపించి అక్కడి ప్రతినిధులను ఆకట్టుకున్న కందేపి రాణి ప్రసాద్‌ను పలువురు సామితి వేత్తలు అభినందించారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి

**-అశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేణి మంజుల**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



అశ వర్కర్ల పనికి తగిన పారితోషకం కాకుండా ఫిక్స్ వేతనం 18 వేల రుపాయలు నిర్ణయించి అందించాలని అశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేణి మంజుల అన్నారు. సోమవారం అశ వర్కర్ల అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ ఈ ఎస్ఐ ఉద్యోగ భధ్రత, ప్రమాద భీమా సౌకర్యం ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 18 సంవత్సరాలు వైద్య ఆరోగ్యశాఖలో ఆరోగ్య కార్యకర్తలుగా దాదాపు 28 వేల మంది ఆశా వర్కర్లు ప్రజలకు సేవలంచడం జరిగిందని అన్నారు. సర్వేలు చేయిస్తూ శ్రమ దోపిడికి గురి చేస్తుందన్నారు. ఆశా వర్కర్లు ప్రజల ఆరోగ్యం కాపాడడం కోసం తమ ఆరోగ్యాలు సైత్యం లెక్క చేయించకుండా పని చేయకుండా పని చేయడం జరిగిందన్నారు. అశ యూనియన్ నాయకులతో చర్యలు జరిపి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, జయశీల, చంద్రకళ, లత, రాణి, లావణ్య, శాంతి, కస్తూరి, రుచిత, పద్మ, హేప్సి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నియంత్రించాలి

ఎలిగేడు, ప్రభాతవార్త :

ప్లాస్టిక్ వాడకం వల్ల ఎన్నో అనర్థాలు ఉంటాయని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ నియంత్రించాలని నాలుపల్లి సర్పంచి సింగిరెడ్డి ఎల్లవ్వ రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎలిగేడు మండలం లాలపల్లి ఎంపిపి ఎస్ పాఠశాలలో స్వచ్ఛ ప్రోగ్రాంలో భాగంగా ప్లాస్టిక్ వాడితే జరిగే నష్టాలపై ప్రధానోపాధ్యాయుడు బొల్లం ప్రవీణ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సునీత, సెక్రటరీ శిరీష, అంగన్వాడీ కార్యకర్త వసంత, ఆశా కార్యకర్త విజయలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## గణనాధునికి కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో నెలకొల్పిన వినాయకుని మండపం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆ వినాయక స్వామి కృపా కటాక్షలు ప్రజలందరిపై ఉండి, ఆయురారోగ్యాలతో ఉండి, పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రాంతమంతా చల్లంగా ఉండేలా చూడాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని రైతులను, యువకులను, మహిళలను కోరారు. జడ్పిటిసి నాగం కుమార్, నాయకులు బాణాల రవీందర్ రెడ్డి, సంటి ఏసుదాసు, వట్టిమల్ల రవి తదితరులున్నారు.

## వినాయక మండపం వద్ద అన్నదానం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద సోమవారం ఇదే గ్రామానికి చెందిన గడ్డం చిన్న రాఘవ రెడ్డి కుమారులు ఎల్లా రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గడ్డం రవీందర్ రెడ్డిలు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సంచార్ కొరియర్ అధినేత, కో ఆప్షన్ సభ్యులు గడ్డం రవీందర్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



## గర్భిణులు,తల్లులకు పోషకాహారంపై అవగాహన ఉండాలి..

**-ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగలక్ష్మి**

కోనరావుపేట, ప్రభాతవార్త



గర్భిణులు, తల్లులకు పోషకాహారం పై అవగాహన కల్గి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగలక్ష్మి సూచించారు. సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లులకు, గర్భిణులకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోషకాహారం విలువల గల పదార్థాలను తీసుకోవాలన్నారు. పుట్టబోయే శిశువులు ఆరోగ్యంగా ఉండేలా, రక్తహీనతతో బాధపడవద్దన్నారు. అందుకే పోషకాహారాల కేంద్రంగా పిలువబడే అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం పంపిణీ చేసే పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలన్నారు. అనంతరం ఆరు నెలల పిల్లలకు అన్న ప్రసాన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోకల రేఖ, ఉపసర్పంచ్ శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఆయా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి ఉద్యోగులు క్యాంప్ ఆఫిస్ ముట్టడి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



అంగన్‌వాడి ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సిపిఐ నాయకులు కడారి రాములు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని క్యాంప్ ఆఫీస్‌ను అంగన్‌వాడి ఉద్యోగుల ముట్టడించారు. బారికేడ్‌లను దాటి క్యాప్ ఆఫీస్‌లకు వెళ్లడాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పదిహేను రోజులుగా సమస్యలు పరిష్కరించాలని సెంటర్లును బంద్ చేసి నిరవధిక సమ్మె చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వం చర్యలకు పిలిచి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని అన్నారు. కనీస వేతనం అమలు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిషన్స్‌లు అమలు చేయాలని అన్నారు. ఎస్ఐ మేడమ్ క్షమాపణ చేప్పాలని రోడ్డుపై బైఠాయించారు. ప్రభుత్వం వెంటనే చర్యలకు పిలుచుకొని సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు చందన, మమత, అంగన్‌వాడి టీచర్స్‌లు, అయాలు పాల్గొన్నారు.

## మహాగణపతిల వద్ద అన్నదానం

ఎలిగేడు, ప్రభాతవార్త :

మహాగణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన గణపతి దేవుని వద్ద ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగిరెడ్డి ఎల్లవ్వ, రాజేశ్వర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజేశం, మల్లారెడ్డి, కిషన్‌రెడ్డిలతో పాటు పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మకు.. 27లక్షల 50వేలు నిధుల కేటాయింపు

- హుజురాబాద్ మున్సిపాలిటీ సమావేశంలో 47 పనులకు ఆమోదం





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులలో చిరకాల సమస్యలు అక్కడే పడకేసి ఉన్న మున్సిపాలిటీ పాలకవర్గం శాశ్వత పనులకు పాతరేసి, తాత్కాలిక పనులకే ఎక్కువగా ప్రాధాన్యతనిస్తుందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం హుజురాబాద్ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కమీషనర్ సమ్మయ్య హజరుకాగా, అధిక సంఖ్యలో కౌన్సిలర్లు హజరైయ్యారు. మున్సిపాలిటీ పరిధిలో 47 పనులకు పాలకవర్గం సమావేశంలో ఆమోదం తెలుపుకుంది. కొద్ది రోజుల్లో రాబోవు సద్దుల బతుకమ్మ, దసరా ఏర్పాట్లకు 27లక్షల 50వేల రూపాయలు నిధులు కేటాయించారు. హుజురాబాద్ పట్టణంలో జరగబోయే కబడ్డీ పోటీలకు టెంట్లు, కుర్చీలు, ఇతరత్ర ఏర్పాట్లకు ఒక లక్ష రూపాయలు నిధులు కేటాయించారు. పారిశుద్య ట్రాక్టర్ల రిపేర్ల కోసం 92వేల 720 రూపాయలు కేటాయించారు. చెత్త సేకరణకు వినియోగించే ఆటోల రిపేరు చేయుటకు 87వేల 720రూపాయలు కేటాయించారు. పట్టణంలో దోమల నివారణకు ఫాగింగ్ మిషన్ల రిపేరు కోసం 57వేల 600 రూపాయలు కేటాయించారు. విలీన గ్రామాల గ్రామ పంచాయితీ సిబ్బంది వేతనాల కోసం 19లక్షల 59వేల 927 రూపాయలు బకాయిలు చెల్లించుటకు తీర్మానించారు. పట్టణంలోని 6వ వార్డులో వివేకవర్ధిని స్కూల్ నుండి గంగోని కుంటకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తరలించుటకు 3లక్షల 32వేల 902 రూపాయలు కేటాయించారు. హిందూ స్మశాన వాటికలో యాష్ లాకర్ ఏర్పాటు చేయుటకు ఒక లక్ష రూపాయలు కేటాయించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, టిపిఓ జ్యోస్న, ఇంచార్జి అసిస్టెంట్ ఇంజనీర్ సాంబరాజు, టిపిఎస్ ఎన్ అశ్విని, సానిటరి ఇన్‌స్పెక్టర్ కిషన్‌రావు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన షావెల్‌ను ప్రారంభించిన జిఎం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియా కృషి భవన్ షావెల్ సెక్షన్‌లో నూతన షావెల్ యంత్రాన్ని ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ సోమవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. టాటా మిటాచి కంపెనీ ద్వారా 4.52 కోట్ల వ్యయంతో 6.5 క్యూబిక్ మీటర్ల హైడ్రాలిక్ సామర్ధ్యంతో అధునాతనమైన రక్షణ హంగులతో కొనుగోలు చేసిన ఈ యంత్రానికి గంగా అని నామకరణం చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించి, ఓసిపి 3 ప్రాజెక్ట్‌కు అందించినట్లు తెలిపారు. ఓసిపి 3 ఉద్యోగుల సామర్థ్యంపై ఉన్న నమ్మకంతో ఈ భారీ యంత్రాలను కొనుగోలు చేసి అందిస్తుందని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాలని ఈ సందర్భంగా జిఎం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, గని మెనేజర్ రమేష్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, బేస్ వర్క్‌షాప్ ఎస్ఇ రామక్రిష్ణ, షావెల్ ఎస్ఇ జనార్ధన్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సంక్షేమాధికారి సురేందర్, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, వివిధ యూనియన్ల నాయకులు జిగురు రవీందర్, సత్యనారాయణ, దావు రమేష్, మొగిలి, మార్కండేయ తదితరులున్నారు.

# పోలీస్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమానికి 346 అర్జీలు

- అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి భారీగా దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 346 మంది నుండి ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. సమస్యలు పరిష్కారం కొరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 346 అర్జీలను స్వీకరించగా అందులో పోలీస్ కమిషనర్‌కు 7, జిల్లా వ్యవసాయ అధికారికి 6, జిల్లా పంచాయతీ అధికారికి 37, కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 23, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి 39, తహసిల్దార్ కొత్తపల్లి కార్యాలయానికి 9, వారధి సొసైటీకి 15 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 210 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీకిరణ్, కరీంనగర్ ఆర్డిఓ కే.మహేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతవరణంలో వినాయక నిమజ్జనంకు భక్తులు, సహకరించాలి

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రశాంత వాతవరణంలో సురక్షిత వినాయక విగ్రహాల నిమజ్జనంకు భక్తులు, ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం పద్మనాయక వంక్షన్ హాల్‌లో వినయాక మండపల నిర్వహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పట్టణంలో వినాయక మండపలు ఏర్పాటు చేసుకోని వినాయక పూజలు నవరాత్రుల నిర్వహించుకొని నిమజ్జనంలో విగ్రహాం రోడ్డుపై పెట్టి రెండు, మూడు రోజులు నిమజ్జనం చేయడం మంచి కాదని అన్నారు. నిమర్జనం రోజు డిజేల అనుమతి లేదని భక్తి శ్రద్దలతో ఒకే రోజు నిమజ్జనం అయ్యే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట భద్రత చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. టిపిటిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్, సెస్ చైర్మన్ చిక్కల రామారావు, డిఎస్పి ఉదయ్ రెడ్డి, పట్టణ సిఐ ఉపేందర్, మున్సిపల్ కమిషనర్ హయాజ్, అధికారులు హిందు ఉత్సవ సమితి నాయకులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్


**పెగడపల్లి - ప్రభాతవార్త :** అన్ని వర్గాల అభివృద్దే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం మండలంలోని వెంగళాయిపేట గ్రామంలో యాదవ సంఘ భవన నిర్మాణానికి రూ. 5లక్షల ప్రోసిడింగ్‌ను సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు దూసుకపోతుందన్నారు. అన్ని వర్గాల శ్రేయాస్సుకు తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం తిరుపతి, సాగి శ్రీనివాస రావు, యాదవ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.



# కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పెండింగ్ భూ సేకరణ త్వరలో పూర్తి చేస్తాం

- వీడియో కాన్ఫరెన్స్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** జిల్లాలో కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పెండింగ్ భూ సేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కేంద్ర అధికారులకు తెలిపారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేంద్ర క్యాబినెట్ సెక్రటేరియట్ సమన్వయ కార్యదర్శి విజయ్ తివాన్ దేశంలోని అన్ని జిల్లాల్లో పురోగతిలో ఉన్న రోడ్లు, రైల్వే లైన్‌ల భూ సేకరణ, తదితర అంశాలపై డిల్లీ నుంచి సమీక్ష నిర్వహించారు. కొత్తపల్లి - మనోహరాబాద్‌కు సంబందించిన రైల్వే లైన్ భూ సేకరణకు సంబందించిన పురోగతిని కేంద్ర ప్రభుత్వ అధికారులు అడిగి తెలుసుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు సంబందించి సుమారు 954 ఎకరాలు భూ సేకరణ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 808 ఎకరాల భూ సేకరణ పూర్తియిందని జిల్లా కలెక్టర్ కేంద్ర అధికారులకు వివరించారు. దీనిని రైల్వే శాఖకు అప్పగించడం జరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న 144 ఎకురాల భూ సేకరణ సాద్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆర్‌డిఓ ఆనంద్ కుమార్, జిల్లా పరిశ్రల శాఖ మేనేజర్ ఉపేందర్ రావు, పర్యవేక్షకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన సివిల్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్



**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త:** సోమవారం నగరంలోని దోబివాడలో ఏర్పాటు చేసిన అతిపెద్ద వినాయకుని విగ్రహానికి రజక యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భక్తులు ప్రతి సంవత్సరం ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ వినాయకుని పండుగ జరుపుకుంటారని, ఇప్పుడు ప్రజలు అందరూ వినాయక మండపల వద్దకు చేరుకుని కుటుంబ సభ్యులతో కలిసి ఇప్పుడు ఒక ఉత్సాహవంతమైన వాతావరణంలో పండుగను జరుపుకునే ఒక మంచి సంప్రదాయం ఏర్పాడిందని వారు న్నారు. ఈ సందర్భంగా మండప నిర్వహకులు సర్దార్ రవీందర్ సింగ్‌కి, బీఆర్ఎస్ పార్టీ రీజ్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్‌లకు సన్మానం చేసి, స్వామి వారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొంతకొండ శ్రావణ్, కొత్తకొండ జయంత్, హరిష్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు

### - బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తొలి తరం స్వయం సేవక్, భారత్ జనసంఘ్ పూర్వ అధ్యక్షులు, రాష్ట్ర ధర్మ పాంచ జన్య, స్వదేశ్ పత్రికల వ్యవస్థాపకులు, రచిత, జర్నలిస్టు, ఏకాత్మ మానవతావాదం సిద్ధాంత సృష్టికర్త పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనియాడారు. బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్‌లో పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలను పురస్కరించుకొని దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి బీజేపీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పండిత్ దీన్ దయాల్ చూపిన మార్గంలోనే బీజేపీ ప్రయాణం చేస్తుందన్నారు. దీన్ దయాల్ ఆలోచన విధానాలను కేంద్రంలోని బీజేపీ మోదీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పేదల కోసం అంత్యోదయ పథకాన్ని తీసుకొచ్చిన వ్యక్తి దీన్ దయాల్ ఉపాధ్యాయ అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్, జానపట్ల స్వామి, ఊగిలె సుధాకర్ పటేల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమురయ్య, ఊరడి శివారెడ్డి, శ్రీరాములు, రాగి సత్యనారాయణ, నవీన్, రమేష్, కమలాకర్ రెడ్డి, హరిప్రసాద్, కొండాలన రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలపై దాడులు చేపిస్తూ కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్న బీజేపీ పాలకులు

### - మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వస్తే అవినీతి లేని పరిపాలన అందిస్తామని, అనేక సార్లు ప్రగల్ బాలు పలికిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాత్రం అధికారపక్షంలోని నాయకులు ఎంత అవినీతి అక్రమాలకు పాల్పడ్డా చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ప్రతిపక్షాలపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతూ ఈడీ, ఐటీ దాడుల చేయిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. సోమవారం కరీంనగర్‌లోని సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంఓల చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పరిపాలన ఉండాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన ఉద్యమాలు నిర్వహించగా తప్పదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, బోయిన అశోక్, అందే స్వామి, టేకుమల్ల సమ్మయ్య గూడెం లక్ష్మి, బండ రాజిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, పిట్టల సమ్మయ్య, పైడిపల్లి రాజు, మచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంయుఎన్ ప్రసంగంలో అవార్డులను గెలుపొందిన పారమిత విద్యార్థులు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని మెలుహా ఇంటర్నేషనల్ స్కూల్ వారి ఆధ్వర్యంలో ఈనెల 22 నుండి 24 వరకు ఎంయుఎన్(మోడల్ యునైటెడ్ నేషన్స్)-2023 కార్యక్రమం నిర్వహించారు. దాదాపు దేశంలోని వివిధ పట్టణాల నుండి 30 పాఠశాలల నుండి సుమారు 300 మంది విద్యార్థి ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మెలుహా మున్-2023 ఎంయుఎన్ సదస్సులో నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు విద్యార్థులు చురుకుగా పాల్గొని అవార్డులను కైవం చేసుకున్నారు. ఆర్.శైలేందర్ పటేల్ 9వ తరగతి లోక్ సభ యొక్క ఉత్తమ ప్రతినిధి అవార్డుని, విహాన కబ్రా 10వ తరగతి ఐక్యరాజ్యసమితి ఉత్తమ ప్రతినిధిగా, వి.రిత్విక్ 8వ తరగతి తజ్కిస్థాన్ ఉత్తమ ప్రతినిధిగా జీ20 విభాగంలో అవార్డులను పొందారు. ఈ సందర్భంగా మోడల్ ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించి అందరి మన్నలను పొంది, అవార్డులను గెలుపొందిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రాకేష్, వియుఎం ప్రసాద్, ఇనోద్‌రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, గైడ్ టీచర్స్ శివరామ కృష్ణ, శ్రేయ బెనర్జీ విద్యార్థులను అభినందించారు.

## రోబోటిక్ మోకాలు కీలు మార్పిడి శాస్త్ర చికిత్స

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** సోమవారం డాక్టర్ బంగారి స్వామి ఆధ్వర్యంలో రోబోటిక్ మోకాలు కీలు మార్పిడి శాస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ శాస్త్ర చికిత్సను సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి భార్య అయిన ఎల్కటూరి లక్ష్మి అనే పేషెంట్‌కి చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ చైర్మన్, సీనియర్ ఆర్థోపెడిక్ అండ్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ.. ఇంతకాలం రాబోటిక్ సర్జరీ అంటే కేవలం హైదరాబాద్ లోనే అన్న సంప్రదాయానికి ముగింపు పలికి సామాన్యునికి కూడా అధునాతన వైద్యం అందుబాటులోకి తేవాలన్న మా లక్ష్యం నెరవేరింది అని అన్నారు. రోబోటిక్ సర్జరీ ద్వారా పేషెంట్‌కి ఎంతో మేలు చేకూరుతుందని, ఈ సర్జరీ ద్వారా తక్కువ రక్త స్రావం, చిన్న గాటు, ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం తక్కువ, తక్కువ సమంలో పేషెంట్ రికవరీ లాంటి ఎన్నో ఉపయోగాలు ఉంటాయని తెలిపారు. ఈ శాస్త్ర చికిత్సలో డాక్టర్ సుధీర్ ద్వారాక నాయుడు, డాక్టర్ మునీష్, డాక్టర్ దామోదర్‌రెడ్డిలు పాల్గొన్నారు.



## ఆర్విన్‌ట్రీ పాఠశాలలో గణపతి ఉత్సవాలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** గణపతి నవరాత్రోవాలను పురస్కరించుకొని ఆర్విన్‌ట్రీ పాఠశాలలో మట్టి వినాయకుడికి నిర్వహించు పూజలో భాగంగ అనేక రకాల పూలు, పండ్లతో పూజించారు. వివిధ రకాలైన పువ్వులతో పాఠశాల ప్రాంగణాన్ని అలంకరించి మట్టితో తయారు చేసిన వినాయకునికి పూజలను నిర్వహించారు. పాఠశాల చైర్మన్ బి.రమణరావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి వినాయకునికి పూజ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని రక్షించాలనే తపనతో గత దశాబ్దకాలంగా మట్టితో వినాయకున్ని ప్రతిష్ఠించి పర్యావరణ సంరక్షణకై తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ గణేష్ నవరాత్రోత్సవాలలో పిల్లలు చాలా ఆహ్లాదంగా పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన గణపతి చరిత్ర నాటకం, పాటలు అలరించాయి. విద్యార్థులు వినాయకుడి గురించిన ఎన్నో విషయాలను వివరించారు. చివరిగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు ప్రత్యేకంగా తీసుకువచ్చిన పుష్పాలతో చేసిన అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుంది

### - కాంగ్రెస్ పార్టీ నేత రమ్య రావు రేగులపాటి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నేత రమ్య రావు రేగులపాటి అన్నారు. కరీంనగర్ నగరంలోని టవర్ సర్కిల్ వద్ద చిరు వ్యాపారం చేసుకుంటున్న నిరుపేదలకు ఇటీవల తెలంగాణలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్ గాంధీ, పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ప్రకటించిన అభయ హస్తం పథకాలతో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, యువ వికాసం, కార్యక్రమాల గ్యారెంటీ కార్డును వీధి వీధి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రమ్యారావు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కరీంనగర్‌తో పాటు రాష్ట్రంలో అత్యధిక సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలిచి తిరిగి అధికారం చేపట్టబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, కమలాకర్, రియాజ్, అన్నపూర్ణ, లక్ష్మి, పద్మ, స్వప్న, రాజేశ్వరి, మల్లమ్మ, మంగ, జ్యోతి, రాధ, కీర్తి, అరుణ, విజయ పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం హుజురాబాద్ పట్టణ అధ్యక్షురాలుగా దేవేంద్ర

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళ విభాగం హుజురాబాద్ పట్టణ అధ్యక్షురాలుగా తాళ్లపల్లి దేవేంద్రని నియామకం బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప, కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. హుజురాబాద్ పట్టణంలోని బీసీ మహిళా విభాగంలోకి మహిళలు భారీగా చేరారు.



# త్వరపడండి... మరో ఐదు రోజులే ఛాన్స్..

## బ్యాంకుల వద్ద కోట్లాది 2000 రూపాయల నోట్లు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ప్రపంచ దేశాలలో ఏ దేశంలోనైతే పెద్ద నోట్లు ముద్రించబడుతాయో.. ఆ దేశంలో ఆర్థిక ద్రవ్యోల్బణం రేటు చిన్నబిన్నం అయిన కిందే లెక్క.. అమెరికా లాంటి అగ్రరాజ్యంలో 1డాలర్ నుండి 100 డాలర్ (నోటు) వరకే ఆర్థిక చలామణి జరుగుతుంది. భారతదేశంలో కొన్ని సంవత్సరాల క్రితం 500నోట్లను, 1000 రూపాయల నోట్లను రద్దు చేసిన భారత ప్రభుత్వం 2000 రూపాయల నోటును ముద్రించి మార్కెట్‌లోకి తీసుకురావడాన్ని ఆర్థిక నిపుణులు సర్వత్ర వ్యతిరేకంచారు. భారత ప్రభుత్వం సుదీర్ఘ కాలం ఆలోచించి ఆర్థిక రంగ నిపుణుల సలహాలు, సూచనలు స్వీకరించి ఈ సంవత్సరం మే 19, 2023న 2000 రూపాయల నోటును రద్దు చేస్తూ చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకుంది. ఈ పెద్ద నోట్ల రద్దుతో దేశంలో అవినీతి కొంతమేరకైనా తగ్గుతుందని నిపుణులు భావించారు. మే 19 నుండి ఈ నెల 30వ తేది వరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గడవు విధించడంతో, ఇప్పటికే ధనవంతుల వద్ద ఉన్న వేలాది కోట్ల రూపాయలు బ్యాంకుల్లో మార్పిడి జరుగగా, హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్ లాంటి వ్యాపార కేంద్రాలలో గడిచిన నాలుగు మాసాల కాలంలో వందల కోట్ల రూపాయలు వ్యాపార వర్గాలతో పాటు పేద, మద్య తరగతి ప్రజలు ఒకటి రెండు నోట్లు ఉన్న వారు సైతం నేరుగా బ్యాంకులలో వ్యాపార కేంద్రాలలో నోట్లు మార్చుకున్నారు. పెద్ద మొత్తంలో కలిగి ఉన్నవారు కిలోల కొద్ది వెండి, బంగారం



కొనుగోలు చేసినవారు లేకపోలేదు. 2000 రూపాయల నోట్లకు మరో 5రోజులే గడువు ఉండడంతో ప్రభుత్వ రంగ బ్యాంకులకు రోజు అడప, దడప నోట్లు వస్తునే ఉన్నాయి. ఇంకా తెలిసో, తెలియకనో ఎక్కడైనా 2000రూపాయల నోట్లు ఉంటే ఈ 5 రోజులు మార్చుకునే అవకాశం ఉందని, బ్యాంకు అధికారులు కష్టమర్లతో చెబుతున్నారు. ఆర్‌బిఐ ఇక గడువు పొడగిస్తుందో.. లేదో..?

# జమ్మికుంట మార్కెట్ లో కొత్త పత్తి కొనుగోళ్ళు షురూ.... కాటన్ విడి పత్తి

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో సోమవారం రైతులు మార్కెట్ యార్డుకు కొత్త పత్తిని తీసుకురాగా ఖరీదు దారులు కొత్త పత్తి కొనుగొళ్ళు షురూ చేశారు. సోమవారం జమ్మికుంట పత్తి మార్కెట్‌కు 1539 క్వింటాళ్ళ పత్తిని రైతులు విక్రయానికి మార్కెట్ యార్డుకు తీసుకువచ్చారు. రైతులు లూజ్ పత్తిని 74 వాహనాల్లో మార్కెట్ యార్డుకు తీసుకువచ్చారు. వ్యాపారులు పత్తికి గరిష్ట ధర రూ. 7100, మోడల్ ధర రూ. 7000, కనీస ధర రూ. 6400 పలికింది. 17 మంది రైతులు పత్తిని కాటన్ బ్యాగ్స్‌లో 27 క్వింటాళ్ళను తీసుకువచ్చారు. గరిష్ట ధర రూ. 6800, మోడల్ ధర రూ. 5850, కనిష్ట ధర రూ. 5వేలు పలికింది. పత్తిని తీసుకువచ్చిన రైతును మార్కెటింగ్ శాఖ అధికారులు సన్మానించారు. 26 మంగళవారం ఖరీదు వ్యాపారస్తులు కోరిక మేరకు మార్కెట్ యార్డుకు సెలవు. బుధవారం రోజున గణేష్ నిమజ్జనం సందర్భంగా మార్కెట్ యార్డుకు సెలవు. గురువారం మిలాద్ ఉద్ నభి పండుగ సందర్భంగా మార్కెట్ కు సెలవు. తిరిగి శుక్రవారం మార్కెట్ ప్రారంభం అగునని మార్కెట్ అధికారులు తెలిపారు.

# సైకిల్‌పై ముత్తుస్వామి పుణ్యక్షేత్రాలా యాత్ర...

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:


లోకో భిన్న రుచి... ఒక్కొక్క మనిషి జీవితంలో ఒక్కొక్క రకమైన జీవిత లక్ష్యం ఉంటుంది. ఆ లక్ష్యంలో భాగంగానే కర్ణాటక రాష్ట్రం బెంగుళూర్ నుండి కాశి వరకు అన్ని రాష్ట్రాలను చుట్టివేస్తూ, ఆయా రాష్ట్రాలలోని ప్రముఖ పుణ్య క్షేత్రాలను దర్శించుకునేందుకు బెంగుళూరుకు చెందిన ముత్తుస్వామి సైకిల్ వెళ్తూ వెళ్తూ సోమవారం హుజురాబాద్‌లో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్బంగా పత్రిక విలేకరులతో మాట్లాడుతూ భారతదేశం సుఖ సంతోషాలతో సుభిక్షంగా అన్ని వర్గాల ప్రజలు కుల మతాలకు అతీతంగా అన్నదమ్ముల్ల కలిసిమెలిసి ఉండాలని కోరుతూ ముక్కోటి దేవతల దర్శనం కోసం సైకిల్ యాత్ర చేస్తున్నానని బెంగుళూరుకు చెందిన ముత్తు స్వామి తెలిపారు. తనకు ఇద్దరు కుమారులు ఉన్నారని, వారు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారని, నా సంకల్ప బలానికి నా ఇద్దరు కొడుకులు యాత్రకు



అయ్యే ఖర్చులు అందజేస్తున్నారని ముత్తుస్వామి తెలిపారు. తన మనస్సులో ఉన్న కోరికను తన పిల్లలకు తెలపడంతో నా ఆశయాన్ని నెరవేర్చుటకు నా పిల్లల సహకారం లభిసు ఒదన్నారు. భగవంతుడి సహకారంతో ఎలాంటి ఆనారోగ్య పాలు కాకుండా ఆరోగ్యంతో రోజుకు 100-120 కిలో మీటర్లు ప్రయాణిస్తున్నానని ముత్తుస్వామి తెలిపారు. తన యా త్ర ముఖ్య ఉద్దేశం భారతదేశం ప్రపంచ దేశాలలో మొదటిస్థానంలో నిలిచి ఈ సృష్టికి ఆదర్శంగా నిలవాలని తాను కోరుకుంటున్నట్లు ఈ సైకిల్ స్వామి తెలిపారు.

# గణేషునికి వైభవంగా కుంకుమ పూజ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని ఎస్సి కాలనీలో ప్రతిష్టించిన గణేషునికి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సోమవారం మహిళలంతా అధిక సంఖ్యలో హజరై ప్రత్యేక పూజలు చేసి వైభవంగా కుంకుమ పూజలు నిర్వహించారు. వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలోని శివాలయంలో గణపతి ఏర్పాటు చేయగా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, ఎంపిటిసి పద్మలత రమేష్, ఎప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, విండో డైరెక్టర్ సమ్మిరెడ్డి తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు, అన్నదానం ఏర్పాటు చేసిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని పలు వార్డులలో జమ్మికుంట మున్సిపల్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి, మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్‌రావుతో పాటు కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, పొనగంటి రాము, పొనగంటి సారంగం, బిఆర్ఎస్ నాయకులు దొడ్డే దుర్గా ప్రసాద్, పరిమల్ల మాణిక్యం, రామడుగు రవి తదితరులు పాల్గొన్నారు.




# మడిపల్లిలో వినాయక మండపాలకు రూ. 5వేల విరాళం అందించిన కౌశిక్ రెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో పలు వినాయక మండపాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ పాడి కౌశిక్ రెడ్డి ఆదేశానుసారం జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావులు మండపాలను సందర్శించి గ్రామంలోని మడిపల్లి గ్రామంలో నెలకొల్పిన 9 వినాయక మండపాలకు రూ. 5వేల వినాయక మండపాల నిర్వాహకులకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరుశురాములు, ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు బండి కుమారస్వామి, బిఆర్ఎస్ నాయకులు పర్లపల్లి రమేష్, నేరెళ్ళ వెంకన్న, వొల్లాల శ్రీనివాస్ గౌడ్, చింతల శ్రీకాంత్, వార్డుమెంబర్లు పసరగొండ శ్రీనివాస్, బండి రవీందర్, బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మహమ్మద్ రహమాన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, కౌశిక్ రెడ్డి సైనిక దళం వ్యవస్థాపకులు బండి నాగరాజు, పాడి కౌశిక్ రెడ్డి సైనిక దళం సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి నాయకులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జనసంఘ్ వ్యవస్థాపక సభ్యులు పండిత్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కోరపల్లి గ్రామంలో సోమవారం పండిత్ దీన్ దయాళ్ చిత్రపటానికి నివాళులు అర్పించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న జన్మించారని, మొదటగా ఆర్ఎస్ఎస్ ప్రచారక్ గా జీవితాన్ని ప్రారంభించిన గొప్ప వ్యక్తి ఏకాత్మ మానవతావాది, గొప్ప సిద్ధాంతకర్త అని దేశ సమైక్యత కోసం కృషి చేశారని కొనియడారు.హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఎంతో కృషి చేశారని, భారతీయ జన సంఘ్ స్థాపించిన వారిలో ఒకరిగా ఎంతో కృషి చేశారని వారు అన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ దీన్ దయాళ్ ఉపాధ్యాయ పేరు మీద పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, అంత్యోదయ విధానం కింద ఉజ్వల యోజన ద్వారా గ్యాస్, జీరో అకౌంట్ ద్వారా జనధన్ భ్యాంక్ ఖాతాలు, ప్రధాని ఆవాజ్ యోజన ద్వారా ఇండ్ల నిర్మాణాలు, దీన్ దయాళ్ గ్రామజ్యోతి ద్వారా ప్రతి గ్రామానికి కరెంటు సరఫరా ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు వారి పేరు మీద కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న బిజెపి ఆధ్వర్యంలో వారికి నివాళులు అర్పించారు. బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గిరవేణి ఐలయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేకల రాజు, ఒద్ది రవి, బావు సాయిలు, గుడ్ల రాజు, కొట్టే లింగయ్య, మహ్మద్ సాబు, కొమురమ్మ, లక్ష్మి, రేణుక పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు వచ్చేందుకు సైనికుల్లా పని చేయాలి

**- మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**- కాంగ్రెస్ ఖమ్మంపల్లి బిఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుని చేరిక**

ముత్తారం, ప్రభాతవార్త.



ఈ సారి ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు అల్లం జగన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ సర్కారులు పాలనలో పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం దొరుకుతుందని అన్నారు. ఇక రానున్నది కాంగ్రెస్ పాలనేనని అన్నారు. కార్యక్రమంలో ముత్తారం మండల ఓబిసి సెల్ అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ఖమ్మంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బగ్గని మొగిలి, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పందుల రాజ్‌కుమార్, వార్డు సభ్యుడు గుడి వెనుక ప్రసాద్, కాంగ్రెస్ కార్యకర్తలు జంబోజు రాఘవాచారి, నారోజు రమేష్, కట్ల శేఖర్, కోల విజయ్, మూగ రవీందర్ తదితరులున్నారు.

# అస్తవ్యస్తంగా మారిన రోడ్లకు మరమ్మత్తులు చేపట్టండి

**- అదనపు కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి**

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని నియోజక వర్గం, ప్రత్యేకంగా ముత్తారం మండలంలో ఇసుక రీచ్‌ల వలన అస్తవ్యస్తంగా మారిన రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌కు ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. లారీలు, ట్రాక్టర్ల ద్వారా ఎక్కువ మొత్తంలో ఇసుకను తరలించడం ద్వారా రోడ్డు ఛిద్రమవుతున్నాయని, మంథని మీదుగా కాటారం వెళ్లే రహదారి, మంథని మీదుగా ఓడేడు వెళ్లే రహదారి, మంథని మీదుగా ఖమ్మంపల్లి వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసం అయ్యాయని, అదేవిధంగా మంథని మీదుగా పెద్దపల్లి వెళ్లే రహదారి సెంటినరీ కాలనీ ప్రాంతంలో తీవ్రంగా చెడిపోయిందని, ఫలితంగా వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, కోట్లాది రూపాయల విలువైన వాహనాల నష్టం జరుగుతుందని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రాణాలను అర చేతుల్లో పెట్టుకొని నడుపుతున్నారని, విలువైన సమయం వృధా అవుతుందని, వాహనదారుల భద్రత ప్రమాదంలో పడిందని, యాక్సిడెంట్లు విపరీతంగా పెరిగిపోయాయని, ముఖ్యంగా వర్షాకాలం కావడంతో సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని, అస్తవ్యస్తంగా మారిన రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని ఈ వినతి ద్వారా కోరారు. వినతి అందించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రవి కంటి సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ అజీం ఖాన్, ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ



బాలాజీ, మాజీ సర్పంచ్‌లు చంద్రు రాజమల్లు, నాగుల రాజయ్య, మాజీ వైస్ ఎంపిపి ఊదరి శంకర్, మోహన్ యాదవ్, ఎస్సీ సెల్ మంథని డివిజన్ ఉపాధ్యక్షులు మంథని సమ్మయ్య, మంథని మండల ఎస్సీ సెల్ కార్యదర్శి అక్కపాక సదయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మంథని లింగయ్య తదితరులున్నారు.

# బిజెపి రామగుండం అసెంబ్లీ కన్వీనర్‌గా పిడుగు కృష్ణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిజెపి రామగుండం నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్‌గా రెండవ సారి పిడుగు కృష్ణ నియమితులయ్యారు. కాగా తనను నియమించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, సహకరించిన మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్య నారాయణకు ఈ సందర్భంగా పిడుగు కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తన సాయశక్తుల పని చేస్తానని అన్నారు.

# ఓసిపి 5ని సందర్శించిన సింగరేణి ఆర్జీ I జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె ఓసిపి 5ని ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఓసిపి 5 ప్రాజెక్ట్ కోల్ బెంచ్ పని స్థలాలను, ప్రవేటిన్‌లను పరిశీలించారు. తదనంతరం అండర్ గ్రౌండ్ గ్యాలరీలలో పని స్థలంలో జరుగుతున్న పనిని పరిశీలించి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన ప్రణాళికల గురించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు, రవాణాకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓసిపి 5 గని క్వారీ పని ప్రదేశాలకు కోల్ బెంచ్‌లు, ఫైర్ ఫైటింగ్ విధానం గురించి చర్చించారు. వర్షా భావం దృష్ట్యా బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఆటకం కలగకుండా ఉండేందుకు చేపట్టాల్సిన ప్రణాళికల గురించి చర్చించారు. రక్షణ చర్యలు పాటిస్తూ పనులను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్.వి.రావు, మేనేజర్ అనిల్ గబాలే, సేఫ్టీ అధికారి పొనగోటి శ్రీనివాస్ తదితరులున్నారు.

# పండిత్ దీన్ దయాళ్ జయంతి వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



బిజెపి ముత్తారం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పార్టీ కార్యాలయంలో మాజీ కిసాన్ మోర్చ అధ్యక్షులు అమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక ముఖ్య నాయకుడు పండిత్ దీన్ దయాల్ 107వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిత్ దీన్ దయాళ్ చిత్ర పటానికి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పెయ్యాల కుమార్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ పాటు పడాలని పిలుపునిచ్చారు. నాయకులు బిరుదు గట్టయ్య, దేవనూరి కొమురయ్య, కెక్కర్ల మహేష్, పిట్టల రాయమల్లు, అలువోజు మహేందర్, కట్ల సమ్మిరెడ్డి, కొవొజ్జుల మల్లయ్య, ఎర్ర నరేష్, మల్యాల రాజయ్య, తాడూరి శ్రీనివాస్ తదితరులున్నారు.

# వినాయక మండపాల వద్ద అన్నదానాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద సోమవారం రోజున అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. పట్టణంలోని గాంధీ నగర్, జవహర్ నగర్, రజక నగర్ తదితర కాలనీలలో అన్నదానాలు భక్తులకు ఏర్పాటు చేశారు. స్థానిక రజక నగర్‌లో కుంకుమ పూజ నిర్వహించగా, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ పూజను వైభవంగా భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో కాలనీలకు సంబంధించిన యువకులు, మహిళలు, యూత్ క్లబ్ సభ్యులు ఆకుల కరుణాకర్, ఆకుల విష్ణు, జయవర్ధన్, నిట్టూరు శ్రీనివాస్, నిట్టూరు మైసయ్య, నిట్టూరు ఆనంద్, చాట్ల శివ, తోటపల్లి సంతోష్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## సమాన హోదా సర్క్యూలర్ సాధన విప్లవ కార్మిక సంఘాల విజయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో కొన్ని జాతీయ కార్మిక సంఘాలు విప్లవ కార్మిక సంఘాలకు సమాన అవకాశం దక్కకుండా వేసిన ఎత్తులను చిత్తు చేసి, యాజమాన్యం మెడలు వంచి, సమాన హోదా సర్క్యులర్‌ను సాధించడం విప్లవ కార్మిక సంఘాల విజయమని తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.కృష్ణ స్పష్టం చేశారు. సోమవారం గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన యూనియన్ ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో ఎన్నికలు వచ్చి గెలిచిన సంఘం బాధ్యతలు స్వీకరించే వరకు ఈ సర్క్యులర్ అమలు చేయాలని ఆయన మరోమారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.నరేష్, డివిజన్ నాయకులు ఎన్.సి.బాబు, ఎండి. యూసుఫ్, ఐ.సాంబయ్య, చంద్రయ్య, కొమురయ్య, మొండయ్య తదితరులున్నారు.

## ఎన్నికలు జరిగే వరకు అన్ని సంఘాలకు అర్హత కల్పించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో కొత్త సర్క్యూలర్‌ను ఇంప్లిమెంట్ చేయాలని, సింగరేణిలో యూనియన్ ఎన్నికలు జరిగేంత వరకు అన్ని సంఘాలకు అర్హత కల్పించాలని హెచ్ఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి గోదావరిఖని హెచ్ఎంఎస్ కార్యాలయంలో ఆర్జీ 1ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో జరిగే ప్రతీ సమావేశానికి అన్ని యూనియన్లను అధికారికంగా పిలవాలని హెచ్ఎంఎస్ తరుపున డిమాండ్ చేశారు. సింగరేణిలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని, ఇంకా ఈ సమావేశంలో అనేక సమస్యలపై చర్చించారు. సమావేశంలో నాయకులు బందారి రాజలింగయ్య, ఎం.ఎ.ఖయ్యూం, దరవేణి కొమురయ్య, చందర్ రావు, రామచంద్రారెడ్డి, కె.డేవిడ్, తోట ప్రభాకర్, గౌహర్ బేగ్, నజీర్, తుమ్మ సంపత్, ఎం.శ్రీధర్ తదితరులున్నారు.

## జనసేనలో కాంగ్రెస్ సీనియర్ నేత చేరిక

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ సీనియర్ నేత బంగారి కనకరాజు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు సోమవారం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జి నేమూరి శంకర్‌గౌడ్ పార్టీ కండువా కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాజలింగం, తెలంగాణ రాష్ట్ర నాయకులు దామోదర్ రెడ్డి, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి మూల హరీస్ గౌడ్‌తోపాటు తదితరులున్నారు.

# చొప్పదండి వార్త



## వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

చొప్పదండి ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలోని వినాయక నిమజ్జనం ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరంచైర్మెన్ వడ్లూరి గంగరాజు, సిఐ రవీందర్, మున్సిపల్ కమీషనర్, శాంతికుమార్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరగాలని గజ ఈతగాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ సమస్యలు తలెత్తకుండా జనరేటర్ సౌకర్యం కూడా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రశాంత్, ఏఈ రాజేశం, సానిటరీ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, వార్డు స్పెషల్ ఆఫీసర్స్ మున్సిపల్ సిబ్బంది



పాల్గొన్నారు.

## గులాబి తీర్థం పుచ్చుకున్న యువత..

**-కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్న ఎమ్మెల్యే రసమయి..**

**-రసమయి గెలుపు కోసం కృషి చేస్తాం**

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామానికి చెందిన 150 మంది యువకులు మండల ఉపాధ్యక్షులు ల్యాగల వీరారెడ్డి,గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎలుక అంజనేయులు,ఉప సర్పంచ్ కుంభం శ్రీనివాస్,ల్యాగల దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ఆద్వర్యంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చు కున్నారు. ఎమ్మెల్యే రస మయి బాలకిషన్ వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ లోచేరిన యువతను కంటికి రెప్పల కాపాడు కుంటానని ,అండగా ఉంటా అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువత మాట్లాడుతూ ఎమ్మెల్యే రసమయి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్,రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు ఇనుకొండ జితేందర్ రెడ్డి,నాయకులు బొంగోని రమేష్,బోయిని



సతీష్,ల్యాగలవెంకట్ రెడ్డి,బుర్ర అంజయ్య, బోయిని తిరుపతి,కనపర్తి చంద్రశేకర్‌సాయి కృష్ణ,అనిల్ పాల్గొన్నారు.

## సామూహిక వినాయక నిమజ్జన ఆహ్వానం

చొప్పదండి ప్రభాతవార్త:

హిందూ ఉత్సవ సమితి చొప్పదండి శాఖ ఆద్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే సామూహిక వినాయక నిమజ్జన రథయాత్ర ఈ నెల 27న బుధవారం నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు పడకంటి కృష్ణ,హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ఎన్నం మునిందర్‌లు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సమైఖ్యతను చాటి చెప్పేందుకు ఏర్పాటు చేయబడ్డ సామూహిక వినాయక నిమజ్జన ఉత్సవాల్లో పాల్గోని హిందూ ధర్మం సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలని వారు అన్నారు. ఈ నెల 27న బుధవారం సాయంత్రం 4 గంటల నుండి జరిగే ఈ ఉత్సవంలో ప్రభుత్వం అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు,అద్యాత్మిక ప్రసంగాలు ఉంటాయని ప్రతి మండప గణనాథుని రథానికి స్వాగత కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ బాంధవులందరూ పాల్గోని హిందూ శక్తిని చాటాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి నాయకులు పొన్నాల తిరుపతి, దండె మహేష్, అనుకారి సాయిక్రిష్ణ, ఇప్పనపల్లి రాజేశం, గడ్డం రమేష్, చిలుకునూరి లక్ష్మిరాజం, కొత్తపల్లి శ్రీనివాస్, మురళి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షునికి తీర్మాణ పత్రం అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఐఎన్‌టియుసి ఆల్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ సంజీవ రెడ్డికి హైదరాబాద్‌లోని వారి నివాసంలో కోల్‌బెల్ట్ వ్యాప్తంగా వర్కింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న తీర్మాణంకు సంబంధించిన పత్రాన్ని ఐఎన్‌టియుసి ప్రతినిధుల బృందం సోమవారం కలిసి అందజేశారు. తీర్మాణంలో ముఖ్యంగా ఐఎన్‌టియుసి కోటాలో జనక్ ప్రసాద్‌కు రామగుండం నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని, లేని పక్షంలో కోల్‌బెల్ట్ వ్యాప్తంగా 12 నియోజక వర్గాలోల కాంగ్రెస్ పార్టీకి ఐఎన్‌టియుసికి సమాయ నిరాకరణ చేస్తుందని ఈ తీర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో తీర్మాణ పత్రం అందించిన వారిలో యూనియన్ ఆలిండియా వైస్ ప్రెసిడెంట్ సత్యజిత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌డి.చంద్రశేఖర్, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి కుమారస్వామి, ధర్మపురి, సెంట్రల్ జనరల్ సెక్రటరీ కాంపల్లి సమ్మయ్య, జిల్లా అధ్యక్షులు వడ్డెపల్లి దాస్‌తోపాఉట నాయకులు రాంశెట్టి నరేందర్, వికాస్ కుమార్ యాదవ్, ఆరెపల్లి శ్రీనివాస్, మనోహర్, పోచయ్య, వెంకటస్వామి, మందమర్రి, దేవీ భూమయ్య, జగన్మోహన్, సాగర్, ఆంజనేయులు, ఎదులాపురం శ్రీనివాస్, రాజయ్య తదితరులున్నారు.

## సేవా రత్న అవార్డు అందుకున్న చిలువేరు స్వామి

రామగిరి-ప్రభాతవార్త



హైదరాబాద్ లోని శాంతి ఆడిటోరియంలో ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్,ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ వారు 18 సంవత్సరాల సెలబ్రేషన్ నిర్వహించారు.అందులో రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులను గుర్తించి వారిని అవార్డులతో సత్కరించారు.ఇందులో భవన నిర్మాణ కార్మికుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి ని ఎంపిక చేసి వారికి సేవా రత్న అవార్డును రిటైర్డ్ హైకోర్టు జడ్జీలు డాక్టర్ జి.చంద్రయ్య,ఎంకేఎస్ జస్వాల్,ఫౌండర్ సూర్యనారాయణ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు.చిలువేరు స్వామి మాట్లాడుతూ సేవా రత్న అవార్డు రావడం అనందంగా ఉందన్నారు.నాయొక్క ప్రతిభను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసిన ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్,ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిసి రోడ్ల పనులు ప్రారంభించిన సర్పంచ్

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని లొంక కేసారం గ్రామంలో సిసి రోడ్ల పనులు వేగవంతంగా మొదలుపెట్టారు.సర్పంచ్ ఎండి.మంజూర్ ప్రత్యేక చొరవతో ఎస్‌డిఎఫ్ నిధుల నుండి ఐదు లక్షలు మంజూరు అయ్యాయి.ఈ మేరకు ఖబరస్తాన్, వానరవనం మరియు నిత్యం రైతులు వెళ్ళే మార్గంలో సిసి రోడ్ల పనులకు శంకుస్తాపన చేశారు.ఎప్పటికప్పుడు గ్రామ అభివృద్ధి విషయంలో సర్పంచ్ ఎప్పుడూ ముందుంటారని గ్రమ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒజ్జ ఓదెలు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ్‌మాసం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని రెవెల్లి గ్రామంలో ఐసిడిఎస్ గంగాధర ప్రాజెక్టు ఆద్వర్యంలో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహార ప్రాముఖ్యత తల్లి ప్రాముఖ్యత రక్తహీనత వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత నార్మల్ డెలివరిలు తక్కువ బరువుతో ఉన్న పిల్లల గురించి అవగాహన కల్పించారు. గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం పోషణమాసం ప్రతిజ్ఞ ర్యాలి నిర్వమించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అథితిగా ఎంపిపి చిలుక రవీందర్, సర్పంచ్ కొత్తూరి లింగమ్మ, ఎంపిటిసి కూకట్ల తిరుపతి, సూపర్‌వైజర్ రమాదేవి, డాక్టర్ శ్రీకాంత్, కార్యదర్శి అనిత, వార్డు సభ్యులు కొమ్ము సుజాత, విజయ, శైలజ, అంగన్‌వాడి టీచర్స్ పద్మాదేవి,సుజాత, ఎఎన్‌ఎమ్, ఆశ గర్భిణీలు, బాలింతలు గ్రామస్తులు తల్లులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి నగదు అందజేత

చొప్పదండి ప్రభాతవార్త:



మండలపరిదిలోని రాగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో అభివృద్ధి కోసం ఎనిమిదివేల రూపాయల నగదును పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.లచ్చయ్య చేతులమీదుగా సదిశ సంస్థ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాగంగా గణితంలో మంచి ప్రతిభ చూపిస్తున్న 10వ తరగతి విద్యార్థి మంజుల శ్రావణ్‌కు రెండువేల రూపాయల నగదు బహుమతిని సదిశ స్వచ్ఛంద సేవకుడు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సదిశ వ్యవస్థపకుడు మాచర్ల గోవర్దన్ కు సంస్థ వాలింటర్స్ సేవకు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదిశ స్వచ్ఛంద సేవకుడు ప్రవీణ్ మాట్లాడుతూసదిశ సంస్థ నిర్వహించు మ్యాథ్స్ టాలెంట్ టెస్టు ఈ సంవత్సరంలో నవంబర్ నెలలో నిర్వహిస్తున్నామని దీనికి సంబందించిన నోటిఫికెషన్ త్వరలో ఈనెల చివరిలో వస్తుందని మరిన్ని వివరాలకు సంబందిత వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సదిశ వాలింటర్స్ పాల్గొన్నారు.

## పోలు రాము ఆద్వర్యంలో అన్నదానం ఏర్పాటు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

వినాయక నవ రాత్రి ఉత్స వాలు మండలంలో ఘ నంగా జరుగుతు న్నాయి. ఉత్స వాల్లో భాగంగా ఏడో రోజు ఆది వారం మండల పాల్లో స్వామీ వారికి భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం గణపతి మండపాల్లో అన్నదానం చేశారు.తిమ్మాపూర్ మండల కేంద్రంలో రచ్చబండ యువసేనా ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద భారత జాగృతి నియోజకవర్గ కన్వీనర్ పోలు రాము ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు: పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంథని నియోజక వర్గ ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు పాదయాత్ర

**- 40 ఏళ్లు అధికారంలో ఉన్న ఒకే కుటుంబం చేసింది ఏమీ లేదు**

**- ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా - ప్రజా ఆశీర్వాద యాత్రలో జడ్పి చైర్మన్ పుట్ట**

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని నియోజక వర్గ ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకునేందుకే ప్రజా ఆశీర్వాద యాత్ర పేరిట పాదయాత్ర చేపడుతున్న పెద్దపల్లి జడ్పి చైర్మన్, మంథని నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మంథని నియోజక వర్గంలో పెద్దపల్లి జడ్పి చైర్మన్, మంథని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ చేపట్టి ప్రజా ఆశీర్వాద యాత్ర ముత్తారం మండలం నుంచి ప్రారంభం అయ్యింది. సోమవారం ఈ పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేతతోపాటు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, భూపాలపల్లి జిల్లా జడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి పాల్గొన్నారు. ముందుగా మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడారు. మంథని నియోజక వర్గంను 40 ఏళ్లుగా ఒకే కుటుంబం పాలిస్తుందని, అయినప్పటికీ ఇంత వారు ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. 2014లో తనకు ఒకసారి ఈ ప్రాంత ప్రజలు అవకాశం కల్పించగా, మంథని నియోజక వర్గం గతంలో ఎన్నడూ చూడనంత అభివృద్ధి



చేసి చూపానని అన్నారు. ఒక పేదవాడు ఎమ్మెల్యేగా గెలిస్తే చూసి జీర్ణించుకోలేక ఇక్కడ ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్న ఆయన తనపై కుట్రలు చేస్తున్నారని అన్నారు. మంథని లాంటి ప్రాంతంలో ఎంతో మంది అద్దె ఇళ్లలో కిరాయి ఉంటున్నారని, అలాంటి వారికి ఇంట్లో ఎవరైనా చనిపోతే కనీసం మృతదేహాన్ని ఆ అద్దె ఇంట్లోకి తీసుకు రానివ్వకపోవడంతో రోడ్డుపైనే అంత్య క్రియలు చేసిన సంఘటనలు చూసిన తాను ఆ పరిస్థితులు రాకుండా ఉండేందుకు మంథనిలో ముక్తి భవనాన్ని నిర్మించానని ఆయన వివరించారు. ఇంకా ఎలాంటి ఎన్నో కార్యక్రమాలను మంథని నియోజక వర్గ ప్రజల కోసం తాను చేశానని చెప్పారు. అభివృద్ధి ఆమడ దూరంలో ఉన్న మంథని నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే తనను ఆశీర్వదించి, మరోసారి అవకాశం కల్పిస్తే చేసి చూపి స్తానని అన్నారు. అడవీ శ్రీరాంపూర్ చౌరస్తాలో సెంట్రల్ లైటింగ్‌ను సిస్టంను ప్రారంభించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, భూపాలపల్లి జడ్పి చైర్ పర్సన్ జక్కు హర్షిని మాట్లాడుతూ మంథని నియోజక వర్గానికి అభివృద్ధి చేసే నాయకుడు అవసరమని, రానున్న ఎన్నికల్లో పుట్ట మధూకర్‌ను భారీగా మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, మహిళా మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు అల్లం తిరుపతి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, డైరెక్టర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితుల కోసం పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

దళితుల అభ్యున్నతి, సంక్షేమం కోసం పాటు పడుతున్న ఏకైక ముఖ్య మంత్రి కెసిఆర్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం స్థానిక మార్కండేయకాలనీలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మాదిగల మహాశక్తి సభకు ఎమ్మెల్యే చందర్ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా డప్పు చప్పులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 60 ఏళ్ల కాలంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ అమలు చేస్తున్నారని, ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి, ప్రజా సంక్షేమం తెలంగాణలో కేవలం తొమ్మిదేళ్ల కాలంలోనే జరిగిందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ ఆహర్నిషలు కృషి చేస్తున్నారని అన్నారు. అపుడే పుట్టిన శిశువు నుంచి, పండు ముసలి వరకు తెలంగాణలో సంక్షేమ పథకాలను చేపడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. రామగుండం నియోజక వర్గ అభివృద్ధి, ఇక్కడి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తాను ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.



రానున్న రోజుల్లో మరోమారు బిఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకు వచ్చి, హ్యాట్రిక్ సిఎంగా కెసిఆర్‌ను గెలిపించాలని, రామగుండం నుంచి తనకు మరో అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, కలువల శిరీష సంజీవ్, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, జనగామ కవిత సరోజిని, బాలరాజ్‌కుమార్, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పార్టీలోచేరిన పలువురికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## బిజెపి నాయకుల నిరసన... రోడ్డుపై బైఠాయింపు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలో సోమవారం బిజెపి మండల అధ్యక్షులు పెయ్యాల కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో గృహలక్ష్మి, బిసి బంధు, దళిత బంధు తమ కార్యకర్తలకు, నాయకులకే వర్తింపజేస్తున్నారని, అలాగే ఇసుక రీచ్‌ల ఏర్పాటుతో రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, వీటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మంథని బిఆర్ఎస్ అభ్యర్థి, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ సోమవారం పాదయాత్ర చేస్తున్న క్రమంలో బిజెపి నాయకులు నిరసన తెలుపగా, పోలీసులు రంగ ప్రవేశం చేసి, వారిని అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అమ్ము శ్రీనివాస్, దేవనూరి కొమురయ్య, యువ నాయకులు కెక్కర్ల మహేష్, అలవోజు మహేందర్, కసివొజ్జుల మల్లయ్య, ఎర్ర నరేష్ తదితరులున్నారు.

## వృద్ధులకు ఆర్మీ రాజు చేయూత

చందుర్తి, ప్రభాతవార్త.

మై గిఫ్ట్ రూపశిల్పి, ప్రముఖ కవి, రచయిత, అనువాదకుడు ఆర్మీ అధికారి పెరుక రాజు తాను విధులు నిర్వహించే ఫిరోజ్ పూర్‌లోని శ్రీరామ్ బాగ్ వృద్ధాశ్రమంను సందర్శించి, వృద్ధులకు పండ్లు, మిఠాయిలు, నిత్యవసర పది రకాల వస్తువుల కిట్లను సోమవారం అందజేశారు. ఆశ్రమంలో ఉన్న 45 మంది వృద్ధులకు మై గిఫ్ట్ సంస్థ ఆధ్వర్యంలో అందజేశారు. రాజు తన కుమారుడి జన్మదిన వేడుకల సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మీ అధికారి జన్మదిన వేడుకల సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మీ అధికారి రాజు మాట్లాడుతూ సృష్టిలో జన్మించిన మానవుడు ఏదో ఒక మంచి పని చేయాలని, చెట్టులా గుట్టలా జీవిస్తూ ఇతరులకు సహకరిస్తూ ముందుకు సాగడమే నిజమైన జీవితమని, వర్ణనలతో కూడిన తన కవిత్వ ధోరణిలో



వివరించారు. అందరినీ ఆకట్టుకున్నవి. వృద్ధులు, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. యువకులు, విద్యార్థులు మానవత్వాన్ని మననం చేసుకుంటూ మనిషితత్వం మంచితత్వం అలవరుచుకొని ముందుకు సాగాలని కోరారు.

# వేములవాడ వార్త

## ప్రజల చూపు కాంగ్రెస్ పార్టీ వైపు

**- నాంపల్లి గ్రామానికి చెందిన 100 మంది కాంగ్రెస్‌లో చేరిక**

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రజల చూపు కాంగ్రెస్ పార్టీ వైపు ఉందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం నాంపల్లి గ్రామానికి చెందిన 100 మంది ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కాంగ్రెస్ కండువా కపి ్ప పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పేదవాన్ని చక్కటి సంక్షేమ పథకాలతో ఆదుకుంటామని అన్నారు. నెలకు 4వేల రూపాయల ఫెన్షన్‌తోపాటు 500 రూపాయలకే సిలిండర్, రైతు భరోసా కింద 15వేల రూపాయలు, కౌలు రైతుకు అందిస్తామని అన్నారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతోపాటు ఐదు లక్షల రూపాయలు ఇస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంఘ స్వామి యాదవ్ తదితరులున్నారు.

## ప్రజలు వీక్షించేలా వినాయక నిమజ్జనం ఏర్పాట్లు చేయాలి

**- నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ**

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలోని గుడి చెరువు ప్రాంతంలో ప్రజలు వీక్షించేలా వినాయక నిమజ్జన ఏర్పాట్లను చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ అన్నారు. సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో గుడి చెరువు ప్రాంతంలోని వినాయక నిమజ్జన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ఏర్పాట్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం బాధాకరమని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వానికి హిందూ దేవాలయాల ద్వారా వచ్చే ఆదాయంపై ఉన్న శ్రద్ధ హిందూ పండుగలపై లేదని అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లను పకడ్బందీగా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు, జిల్లా అధికార ప్రతినిధి ముప్పిడి శ్రీనివాస్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్‌కు సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్‌గా ఎన్నికైన పిట్టల బాబును జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్, రాష్ట్ర బిజెపి నాయకురాలు తుల ఉమా సోమవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు హనుమయ్య చారి, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తుపాకుల రవి తదితరులున్నారు.

# అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందేనా

**గంభీరావుపేటలో పూర్తికాని లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ**

**మంత్రి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీకి అధికారుల సన్నాహాలు**



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*
ఎప్పుడెప్పుడాని డబుల్ బెడ్‌రూం ఇళ్లకై ఎదిరిచూస్తున్న లబ్దిదారుల ఎదిరిచూపుకు ముహుర్తం కారరయింది. అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందేనా అని పలువురు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. గంభీరావుపేట మండల వ్యాప్తంగా మండల కేంద్రంలోని బీసీ కాలనీలో 168, బరిగెలగూడెం ఎస్సీ కాలనీలో 104, లింగన్నపేటలో 50, కోళ్లమద్దిలో 19, నర్మాల గ్రామంలో 30 డబుల్ బెడ్‌రూం ఇళ్లు పూర్తికాగా, బుధవారం మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ఆయా గ్రామాల లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీకి అధికారులు సన్నహాలు చేస్తున్నారు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సైతం సోమవారం మండలంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలించారు, మండల కేంద్రంలో బీసీ, ఎస్సీ కాలనీతో కలిపి 272 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి గాను ఇప్పటీవరకు పూర్తి స్థాయిలో లబ్దిదారుల ఎంపిక పూర్తయిన దాఖలాలు కనిపించడంలేదు. ఇప్పటీ వరకు మూడుమార్లు గ్రామసభ నిర్వహించి లబ్దిదారుల ఎంపిక లిస్టు ప్రకటించే క్రమంలో అనర్హులకు ఇళ్ల కేటాయించారనే ఆరోపణలతో లబ్దిదారుల ఎంపిక వాయిదాపడుతూ వచ్చింది. ఇటీవల నిర్వహించిన గ్రామసభలో గతంలో ఎంపిక చేసిన పాత జాబితా లబ్దిదారులు కాకుండా, జాబితాలో కొత్త లబ్దిదారులు చేర్చారన్న ఆరోపణలతో మళ్లీ లబ్దిదారుల సర్వే మొదటికి వచ్చింది. దాదాపు రెండు నెలలుగా లబ్దిదారుల ఎంపిక సర్వే కొనసాగుతుండి, ఇప్పటీవరకు లబ్దిదారులను ఎంపిక చేస్తూ నాల్గు సార్లు తయారుచేసిన జాబితా ఏ ఒక్కటి కొలిక్కి వచ్చిన దాఖలాలు కనిపించడంలేదు. అర్హులైన లబ్దిదారులకు కాకుండా అనర్హులకు లబ్దిచేకూరే అవకాశాలు కనిపిస్తున్నాయన్న ఆరోపణలు బాహటంగా వినిపిస్తున్నాయి. ఇళ్లు ఇప్పిస్తామని కొంత మంది లబ్దిదారుల నుండి డబ్బులు వసూలు చేసినట్లుగా తెలుస్తుంది. ఎంపిక చేసిన లబ్దిదారులను గ్రామసభ నిర్వహించి గ్రామసభలో చదిని వినిపించాలనే నిబంధన ఉన్నప్పటికి, అవిఏమి ఇక్కడ వర్తించినట్లు కనిపించడంలేదు. మంత్రి చేతుల మీదుగా అప్పటీ పూర్తి కొంత మంది లబ్దిదారులకు ఇళ్ల పట్టాలు అందచేసి చేతులు దులువుకునే ప్రయత్నాలు సాగుతున్నాయని కొంత మంది నుండి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లబ్దిదారుల ఎంపికపై తహసీల్దార్ వివరణ

అబ్దిదారుల ఎంపిక విషయమై తహసీల్దార్ లగెశెట్టి భూపతిని సోమవారం వివరణ కోరగా ఇప్పటీవరకు పూర్తి స్థాయిలో లబ్దిదారుల ఎంపిక పూర్తికాలేదని, ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్దిదారులకు లబ్దిచేకూరే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు.

# ధర్మపురి వార్త

## భవన నిర్మాణ కార్మికులు ఆరోగ్య మేళాను సద్వినియోగం చేసుకోవాలి

*మల్యాల, ప్రభాత వార్త:*



రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేకించి చేపడుతున్న ఆరోగ్య పరీక్షల శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సిఐసిసి జగిత్యాల జిల్లా హెల్త్ కేర్ కో ఆర్డినేటర్ ధరవాత్ శ్రీనివాస్ కోరారు. సోమవారం మండలంలోని లంబాడిపల్లిలో భవన నిర్మాణ కార్మికునిగా గుర్తింపు కార్డు పొందిన వారికి 50 రకాల పరీక్షలను నిర్వహించారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణకై ముఖ్యంగా థైరాయిడ్, హెచ్ఐవి, సిబిపి, కిడ్నీ, ఎల్ఎఫ్‌టి, అంటూ వ్యాదులు, హెచ్‌బిఏ వన్ సి, కొలెస్ట్రాల్ వంటి పలు రకాల టెస్టులను శిబిరాల వల్ల సేకరించిన పరీక్షల హెల్త్ ప్రొఫైల్ ని 15 రోజుల లోపు కార్డుదారులకు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడిపల్లి సర్పంచ్ కట్కూరి తిరుపతి, సిఐసిసి సిబ్బంది అనిల్ కుమార్, రాజేష్, విశ్వనాథ్ సుమన్, రాజ్, క్యాంపు కో ఆర్డినేటర్ రఫీ, ఉద్దీన్ పాల్గొన్నారు.

**నేడు మూడు గ్రామాల కార్మికులకు పరీక్షలు....**

కాగా మంగళవారం లంబాడిపల్లి గ్రామంలోనే దోమలకుంట, తాటిపల్లి, తక్కళ్లపల్లి గ్రామాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కో ఆర్డినేటర్ శ్రీనివాస్ కోరారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఆల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ

*మల్యాల, ప్రభాత వార్త:*



జాతీయ స్థాయిలో క్రీడ పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులను ఆల్ఫోర్స్ విద్య సంస్థ అధినేత నరేందర్ రెడ్డి అభినందించారు. ఇటీవల హైదరాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 33వ జాతీయ స్థాయి కరాటే పోటీలలో వివిధ రాష్ట్రాలకు చెందిన 3000 మంది క్రీడాకారులు పాల్గొనగా అందులో మల్యాల ఆల్ఫోర్స్ స్కూల్ కి చెందిన 14 మంది క్రీడాకారులు పాల్గొని 19 పతకాలు సాధించారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కటా, కుమితే (ఫైట్) సబ్ జూనియర్, జూనియర్, క్యాడెట్, సీనియర్ బాలుర విభాగాల్లో పాల్గొన్న ఆల్ఫోర్స్ క్రీడాకారులు మున్నా, సహర్షలు మొదటి స్థానంలో నిలవగా స్నేహవర్షిత, శ్రీజ, రిషిక, అక్షయ, మేధ శ్రీ, అన్విత, అశ్వథామ, శ్రీచరణ్, అఖిల్, చైతన్య, చరణ్, అఖిలేష్ ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి పలు పథకాలను సాధించినట్లు వివరించారు. పథకాలు సాధించిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం పెంపొందుతుందని ప్రస్తుత పరిస్థితుల్లో అమ్మాయిలు, ఆత్మరక్షణ విద్యా అయిన కరాటే ను తప్పకుండా నేర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ స్కూల్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలకు పోషక ఆహారంపై అవగాహన

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్, వాగ్దేవి



పాఠశాలలో సోమవారం పోషణ మాసం సందర్భంగా కిషోర బాలికలకు పోషక విలువలు కలిగిన ఆహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్యాల ఐసిడిఎస్ సిడిపిఓ నర్సింగారాణి మాట్లాడుతూ... కిషోర బాలికలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్లనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ముఖ్యంగా రక్తహీనత లోపం రాకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, మిల్లెట్స్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజశ్రీ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూకపల్లి ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం

*మల్యాల, ప్రభాత వార్త:*
మల్యాల మండలం నూకపల్లిలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని సోమవారం కేంద్ర బృందం సభ్యులు సందర్శించారు. సబ్ సెంటర్ లో అంతర్జాతీయ ప్రమాణాలు, 7రకాల ఆరోగ్య సూచికలపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు నీలాంజన్ ఈ మధుల్ ఇస్లాం శ్రీధర్, డిఎంహెచ్ఓ శ్రీనివాస్, సంయుద్దీన్ తో పాటు మల్యాల మెడికల్ అధికారి మౌనిక, నరేష్, సతీష్, స్వామితో పాటు మండల ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## 10వేల ఆర్థిక సహాయం చేసిన బ్యాంక్ సిబ్బంది

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండల కేంద్రంలో వివోఏ ఈర్ల రాజకుమారి కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సురేంద్ర, బ్యాంక్ సిబ్బంది రాజకుమారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే ప్రజలకు ఎంతో సేవలు అందించారని, వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకుని బ్యాంక్ సిబ్బందితో కలిసి వారి కుటుంబానికి 10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశామని వారు తెలిపారు.తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సురేంద్ర, ఓల్డ్ మేనేజర్ ఏ. సతీష్ కుమార్, బి. మురళీకృష్ణ, అజయ్ రెడ్డి, రాము, చిన్నము నాయుడు, సిహెచ్ కనకరాజు, బాలసుబ్రహ్మణ్యం. టి. రమేష్, జి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతిని విజయవంతం చేయాలి

*మల్యాల, ప్రభాత వార్త:*
చాకలి ఐలమ్మ 128వ జయంతోత్సవాలను నేడు రాష్ట్ర వ్యా ప్తంగా ఘనంగా జరు పుకోవాలని చాకలి ఐలమ్మ జయంతోత్సవ కమిటి రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌరవల్లి లక్ష్మణ్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.... రజకుల హక్కుల సాధనకై, ఉద్యమ వీరనారి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లో జరిగే కార్యక్రమాలకు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కుల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న రజకులకులందరికి హెల్త్ కార్డులతో పాటు పెన్షన్ అందించాలని, అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో లాండ్రీ నియమాకాలలో ఇతరులకు అవకాశం కల్పించకుండా రజక వృత్తిపై ఆధారపడుతున్న వారికి అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలన్న డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలోపే అసెంబ్లీలో తీర్మానం చేపట్టాలని కూడా ఆయన కోరారు.

## సమస్యల సాధనకై మోకాళ్ళపై నిలుచుని అంగన్‌వాడీ ల నిరసన

*మల్యాల, ప్రభాత వార్త:*
తమ సమస్యల సాధనకై గత 15 రోజులుగా చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం మల్యాల మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది మోకాళ్ళపై నిలుచుని తమ నిరసన తెలిపారు. ఇదిలా ఉండగా తాము చేపట్టిన సమ్మెకు ప్రభుత్వం ఉక్కుపాదం మోపి అణిచివేయాలని చూస్తే తమ ఉద్యమం తీవ్రం చేస్తామని ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.



# మహానీయుల స్ఫూర్తితో ప్రజా ఆశీర్వాద యాత్రకు శ్రీకారం

మంథని - ప్రభాతవార్త

మహానీయులు స్ఫూర్తితో ప్రజా ఆశీర్వాద యాత్రకు శ్రీకారం చుట్టామని ఈ పాదయాత్రను ప్రారంభించే ముందు సోమవారం జడ్పీ చైర్మన్ పుట్ట మదు మంథని పట్టణంలోని మహానీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణంలోని రాజగృహానుండి పెద్దపల్లి ఎంపి బొర్లకుంట వెంకటేశ్‌నేత, రామగుండం ఎమ్మెల్యే జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్, భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలసి ఆయన పట్టణంలోని విశ్వ బ్రాహ్మణవీధిలోని వినాయకున్ని, గాంధీచౌక్‌లోని గణపతి విగ్రహాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం మహానీయులు జ్యోతిరావు ఫూలే, అంబేడ్కర్, స్వామి వివేకానంద, చాకలి ఐలమ్మ, జగ్జీవన్‌రాం, ఆచార్య జయశంకర్, దొడ్డి కొమురయ్య, బిపి మండల్, సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆనంతరం ముత్తారం మండల కేంద్రంలోనుండి ప్రారంభించే



ప్రజా ఆశీర్వాద యాత్రకు భారీ కాన్వాయితో వెళ్లారు. ఈ ప్రజా ఆశీర్వాద యాత్ర నియోజకవర ంలోని అన్ని మండలాల్లో 15రోజుల్లో 311 కిలోమీటర్లు కొనసాగనున్నది. ఈ కార ్యక్రమంలో మంథని మండలానికి చెందిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వరదలతో నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ప్రభుత్వం పరిహారం చెల్లించాలి

మంథని - ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీవర్షాలు వరదలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం వెంటనే పంట నష్టం అంచనావేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కాం గ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్‌కు వినతి పత్రం అందించారు. సోమవారం మంథని తాహసీల్దార్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన రైతుల పక్షాన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని డివిజన్‌లోని ముత్తారం మండలంలోని ఓడేడ్, అడవిశ్రీరాంపూర్, ఖమ్మంపల్లి గ్రామాల్లో దాదాపు 1500 ఎకరాల వ్యవసాయభూమిలో మానేరు నది ఉప్పొంగటంతో ఇసుకమేటలు వేయటంతోపాటు తీర ప్రాంతంలోని రైతుల వ్యవసాయ మోటర్లు, పైపులైన్లు, వివిధ రకాల పండ్ల చెట్లు, ట్రాక్టర్లు, విద్యుత్ స్థంబాలు ట్రాన్స్ ఫార్మర్లు కొట్టుకపోవటంతో రైతులకు తీరని నష్టం ఏర్పడిందన్నారు. అదేవిదంగా మంథని మండలంలో పోతారం, విలోచవరం, గుంజపడుగు, మంథని, ఉప్పట్ల, ఖానాపూర్, ఖాన్‌సాయిపేట, ఆరెంద, మల్లారం, నాగెపల్లి, అడవిసోమన్‌పల్లి, గోపాల్‌పూర్, ఓదాల గ్రామాలోల గత ఏడాడి వరదలతో తీవ్రనష్టం జరిగిందని ఇండ్లుకూలీ విలువైన సామాగ్రి ధ్వంసమైయ్యాయని కోట్లాది రూపాయలు ఆస్థినష్టం జరిగినను ఇంత



వరకుఏలాంటి పరిహారం అందించలేదని ఆయన పేర్కొన్నారు. ఇటీవలి వరదలతో మంథని డివిజన్‌లో వందలాది ఎకరాల్లో పంటలు పండించుకోలేని పరిస్థితి ఏర్పడిందని వీరందరికి ప్రభుత్వం తక్షణమే పంటపరిహారం చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్, ముత్తారం మండల కాంగ్రెస్ అద్యక్షుడు బాలాజి, కాంగ్రెస్ నాయకులు చంద్రు రాజమల్లు, పార్వతి కిరణ్, రావికంటి సతీష్, మోహన్, పేరవేన లింగయ్యయాదవ్, ఆజీంఖాన్, నాగుల రాజయ్య, సదయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ధ్వంసమైన రహదారులకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి

మంథని - ప్రభాతవార్త

మండలంలో ఇసుకక్వారీల మూలంగా అధిక లోడ్‌తో ఇసుకలారీలు వెళ్లటంతో రోడ్లు చాలా చోట్ల చెడిపోయాయని చెడిపోయిన రహదారులను వెంటనే మరమ్మత్తులు చేయించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ జిల్లా అదనపు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం తాహసీల్దార్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక లారీలు, ఇసుక ట్రాక్టర్ల మూలంగా రోడ్లు తీ వ్రంగా దెబ్బతిన్నాయని దీనితో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మంథని నుండి పెద్దపల్లికి వెళ్లే ప్రధానరహదారి సెంటనరికాలని ప్రాంతంలో తీవ్రంగా చెడిపోయిందన్నారు. దీనితో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మంథని నుండి ఖమ్మంపల్లి వెళ్లేరోడ్డు, మంథని నుండి ఓడేడ్‌కు వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసమైందన్నారు. ఈవిషయంలో స ్పందించి వెంటనే చెడిపోయిన రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, ముత్తారం మండల కాంగ్రెస్ అద్యక్షుడు బాలాజి, కాంగ్రెస్ నాయకులు



చంద్రు రాజమల్లు, పార్వతి కిరణ్, రావికంటి సతీష్, మోహన్, పేరవేన లింగయ్యయాదవ్, ఆజీంఖాన్, నాగుల రాజయ్య, సదయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్, ముత్తారం మండల కాంగ్రెస్ అద్యక్షుడు బాలాజి, కాంగ్రెస్ నాయకులు చంద్రు రాజమల్లు, పార్వతి కిరణ్, రావికంటి సతీష్, మోహన్, పేరవేన లింగయ్యయాదవ్, ఆజీంఖాన్, నాగుల రాజయ్య, సదయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గణపతి మండపం వద్ద మహా అగర్‌బత్తి ఏర్పాటు

మంథని - ప్రభాతవార్త

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ గణేష మండపాల వద్ద భక్తులను ఆకట్టుకోవటానికి నిర్వాహకులు వివిధ రకాల ఏర్పాట్లు చేస్తారు. దీనిలో భాగంగానే పట్టణంలోని గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయకుని మండపం వద్ద దాదాపు 5పీట్ల ఎత్తు ఉన్న మహా అగర్‌బత్తిని సోమవారం వెలిగించారు. ఈ అగర్‌బత్తి దాదాపు రెండు రోజుల పాటు వెలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కాగా ఈ అగరబత్తిని పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్‌నేత, జడ్పీ చైర్మన్ పుట్ట మదు, భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన ఆరెపల్లి కుమార్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కౌన్సిలర్ వికె రవి,



కొమురోజు మారుతి, కొమురోజు చంద్రమోహన్, కొమురోజు శ్రీనివాస్, కజ్జం శంకర్, సిరిపురం రమేష్, రేపాల ఉమాదేవి, పెండ్యాల రాంకుమార్, కొమురోజు వేణు, వడ్లకొండ జ్యోతి, కొమురోజు రమ్య, కొమురోజు హరిత గుడిమల్ల సునిత, ఒల్లాల జ్యోతి, కొమురోజు రమ, సిరిపురం సరిత, కజ్జం సంధ్య, పెండ్యాల అనిత తదితరులు పాల్గొన్నారు.

## మంథని వార్త

# గాంధీచౌక్ గణపతి మండపంలో మహిళల సామూహిక మంగళహారతులు

మంథని - ప్రభాతవార్త



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మంథని పట్టణంలోని గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సోమవారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళల ఆధ్వర్యంలో గణపతి దేవునికి ఘనంగా సామూహిక మంగళహారతుల నిర్వహించారు. ఈ సందర్భంగా దీపాలతో ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. అనంతరం భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కౌన్సిలర్ వికె రవి, కొమురోజు మారుతి, కొమురోజు చంద్రమోహన్, కొమురోజు శ్రీనివాస్, కజ్జం శంకర్, సిరిపురం రమేష్, రేపాల ఉమాదేవి, పెండ్యాల రాంకుమార్, కొమురోజు వేణు, వడ్లకొండ జ్యోతి, కొమురోజు రమ్య, కొమురోజు హరిత గుడిమల్ల సునిత, ఒల్లాల జ్యోతి, కొమురోజు రమ, సిరిపురం సరిత, కజ్జం సంధ్య, పెండ్యాల అనిత తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ I అభ్యర్థులకు ప్రభుత్వం భేషరతుగా క్షమాపణలు చెప్పాలి

మంథని - ప్రభాతవార్త



రాష్ట్రంలో గ్రూప్ 1 పరీక్షలు రాసిన అభ్యర్థులకు ప్రభుత్వం బేషరతుగా క్షమాపణలు చెప్పాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నీళ్లు నిధులు నియామకాల పేరుతో తెలంగాణ ఉద్యమకారులను ఉద్యమబాట పట్టించిన కెసిఆర్ రాష్ట్రం సాధించుకున్న తరువాత నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపాడన్నారు. ఇటీవల జరిగిన గ్రూప్ 1 పరీక్షల్లో బయోమెట్రిక్ విధానం లేకపోవటం ఓఎమ్మార్‌షీట్ పైన హాల్‌టికెట్ నంబర్ లేకపోవటంతో నిరుద్యోగులకు అనుమానం వచ్చి ఉన్నత న్యాయస్తానాన్ని ఆశ్రయించటంతో గ్రూప్ 1 ప్రశ్నపత్రం లీకైందని అనుమానంతో పరీక్షలను రద్దుచేసిందన్నారు. దీనితో లక్షలాది మంది నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించటానికి హైదరాబాద్, కరీంనగర్‌లాంటి పట్టణాల్లో ఉంటూ కోచింగ్‌లు తీసుకున్నారని దీనితో నిరుద్యోగులు లక్షలాది రూపాయలు నష్టపోయారని వారు పేర్కొన్నారు. దీనికి నైతిక భాద్యత వహించి రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 1పరీక్షరాసిన ప్రతి ఒక్క నిరుద్యోగికి రూ. 5లక్షల నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెపి ్ప బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని వారు పేర్కొన్నారు. రా ష్ట్రంలో ఖాళీగా ఉన్న 1.5లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అద్యక్షుడు వీరబోయిన రాజేందర్, పట్టణ అద్యక్షుడు బూడిద తిరుపతి, మండల ఇంఛార్జీ తొట మధూకర్, ఎస్సీ మోర్చా అద్యక్షుడు బూడిద రాజు నాయకులు కోరవేన మల్లికార్జున్ పటేల్, షరుపోద్దీన్, గురువేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కారం చూపాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అన్నారు. సోమవారం నిర్వహించాన ప్రజావాణిలో ప్రజల నుండి 40 ఫిర్యాదులను అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయక్,గౌతంరెడ్డి స్వీకరించారు. ఈ సందర్భగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో దరఖాస్తులను చేసుకొని బాధితులు జిల్ల నలుమూల నుండి రావడం జరుగుతుందని అని వారి సత్వర న్యాయం అందిచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. తిరస్కరించిన దరఖస్తులను పక్షంలో అందుకు గల కారణాలను ఆర్జీదారుడికి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అర్డీవో మధుసూదన్, అధికారులు పాల్గొన్నారు.

# జివిఆర్ కి ప్రగతి భవన్ నుండి పిలుపు

**- హుటాహుటిన హైదరాబాద్ చేరిన గంట**



**రామగిరి-ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కి చెందిన ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసి సభ్యుడు గంట వెంకట రమణారెడ్డి కి ప్రగతిభవన్ నుండి పిలుపు వచ్చింది. దీంతో హుటాహుటిన హైదరాబాద్ చేరి మంత్రి కొప్పుల ఈశ్వర్ తో కలిసి ప్రగతిభవన్ లో కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. రమణారెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు,రాస్తారోకోలు,దర్నాలు చేసి కేసుల పాలై జైలుకు వెళ్ళిన సందర్భాలు ఉన్నాయని అయినప్పటికి ఇప్పుడున్న పరిస్థితులల్లో సరైన గుర్తింపు లేక ఆర్థికంగా,మానసికంగా దెబ్బతిని మనసు చంపుకోని తెలంగాణ ఉద్యమాన్ని గుర్తుచేసుకుంటు,కేసిఆర్ కోసం పనిచేస్తున్నానని ఆవేదన వ్యక్తం చేసినట్లు గంటా తెలిపారు.దీంతో సానుకూలంగా స్పందించిన కేటీఆర్ తప్పకుండా ఉద్యమకారులను దృష్టిలో పెట్టుకోని ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని,త్వరలో మళ్ళీ సమావేశం ఏర్పాటు చేస్తామని భరోసా ఇస్తూ,మంథని స్థితిగతులపై ఆరా తీసి భవిష్యత్ కార్యచరణ గురించి ప్రస్తావించారు.కేసిఆర్ ఆదేశాల మేరకు కేటీఆర్ పిలుపు మేరకు మంథనిలో రానున్న ఎన్నికల దృష్ట్యా బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని కేటీఆర్ కు రమణారెడ్డి హామి ఇచ్చినట్లు గంట రమణారెడ్డి తెలిపారు.

# ప్రజావాణి సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కార మార్గం చూపాలి





**- ప్రజావాణికి 31 ఫిర్యాదులు - అదనపు కలెక్టర్లు బిఎస్ లత,టిఎస్ దివాకర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని అదనపు కలెక్టర్లు బిఎస్ లత,టిఎస్ దివాకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులు అదనపు కలెక్టర్లు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 31 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్**

**మంథని - ప్రభాతవార్త :** ప్రజల నుండి వచ్చే ఆర్జీలు సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కారించే దిశగా అధికారులు కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. సోమవారం మంథని తాహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథనిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందని ఆయన అన్నారు. ఈ ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చే ఆర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి వెంటనే వాటిని పరిష్కరించేవిధంగా చూడాలని ఆయన సూచించారు. డివిజన్ కే ంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 104 ధరఖాస్తులు వచ్చాయని వీటిలో రెవెన్యూకు సంబంధించినవి 67 ధరఖాస్తులు, డిఆర్‌డిఓ కు చెందినవి 13, ఎడి అగ్రికల్చర్ 1, ఎస్‌హెచ్‌ఓ మంథని 1, మున్సిపల్ కమీషనర్ 4, డిఎంహెచ్‌ఓ 2, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ 2, ఎస్సీ కార్పోరేషన్ 2, ఎంపిడివో మంథని 4, ఎంపిడివో కమాన్‌పూర్ 1 వచ్చినట్లు ఆయన తెలిపాడు.

ధరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. వీటిలో మంథని పట్టణానికి చెందిన ఆజీంఖాన్ తన తల్లి కరోనాతో మరణించిందని ప్రభుత్వ సహాయం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా దీనిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మంథని మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్ ఇసుక రీచ్‌ల కారణంగా మరమ్మత్తుకు గురైన రహదారులను వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరగా ఏడి మైన్స్‌కురాస్తే అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార కృక్రమంలో మంథని ఆర్డీవో హనుమ నాయక్, డివిజన్ పరిపాలన అధికారి తూము రవిందర్, సర్వే ల్యాండ్ రికార్డు డిఇ విజయ శంకర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, డివిజన్ అధికారులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మ గుండంలోపుణ్య స్నానాలు ఆచరించి, తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని తరించారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎక్కడ ఇబ్బందులుతలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# గణేష్ నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** గణేష్ నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సూచించారు.గణేష్ నిమజ్జన ఉత్సవాల కోసం స్థానిక గోదావరి తీరాన ఏర్పాటు చేసిన ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించారు.నిమజ్జన ఉత్సవాల రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.సందర్భంగా ఎస్పీ వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,వైస్ చైర్మన్ ఇందారపు రామన్న,సీఐ రమణమూర్తి,మున్సిపల్ కమిషనర్ రమేష్,ఎస్సై దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఒక ఇంట్లో ఉన్న ఓటర్లందరు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలి

**- 3 రోజులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలి - అదనపు కలెక్టటర్ ప్రఫుల్ దేశాయ్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** ఒక ఇంట్లో ఉన్న ఓటర్లందరి పేర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉన్నాయా వేరే వేరే పోలింగ్ కేంద్రాల్లో ఉన్నాయా అని క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి పరిశీలించి సరిచేయాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సూపర్వైజర్లు, బిఎల్ఓలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఒన్ని చోట్ల ఒక ఇంట్లో ఉన్న ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో కాకుండా వేరే వేరే పోలింగ్ కేంద్రంలో ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందని అన్నారు. బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో 3 రోజుల పాటు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి ఇట్టి వాటిని పరిశీలించి సరి చేయాలని అన్నారు. ఒక ఇంట్లో ఓటు హక్కు ఉన్న వారందరూ వేరు వేరు పోలింగ్ కేంద్రంలో కాకుండా ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఫారం 6, 7, 8లను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేష్, బూత్ లెవెల్ అధికారులు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

